జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 333 విశాఖపట్నం | సోమవారం 31 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00

## బీసీ ముఖ్యమంత్రే లక్ష్యంగా...

# బహుజన ఏకీకరణ...



- రెండు కులాలకే పదవులా.. ఇకముందు బహుజనులదే భవిష్యత్తు...
- పూరిగుడిసెలు లేని రాష్ట్రం కావాలి...
- ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటైన పార్టీ సన్నాహక కమిటీలు...
- పార్స్ రాష్ట్ర కమిటీ సమావేశంలో పలు తీర్మానాలు...

విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి అన్ని కులాలకు సమన్యాయం,పాలనకు దూరంగా ఉన్న కులాలకు ప్రాతినిధ్యం బీసీని ముఖ్యమంత్రిని చేయడం మా ఆశయం అని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు తెలిపారు. విజయవాడ ఐలాపురం కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . స్వతంత్ర భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు కేవలం రెండు కులాలకు చెందిన ప్రతినిధులు మాత్రమే ముఖ్యమంత్రి పదవులు అధిరోహించి పాలిస్తున్నారని దీంతో రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు.దీనికి తోడు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజానీకం ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతూ దినదిన గండంగా జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,ఓసి కులాలతో పాటు ఆయా ఉపకులాలు సైతం సుమారు 200 పైగా ఉన్నాయని వీరందరికీ చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యం గా పార్స్ ముందుకు సాగుతుందని అన్నారు.పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఈ ఏడాది అక్టోబర్ నెలలో ఒక కొత్త పార్టీని ఆవిర్భవిస్తుందని పార్టీకి రాష్ట్ర ప్రజానీకం యావత్తు మద్దతు ఇవ్వాలని కోరారు. కేవలం రెండు కులాల వారికే ముఖ్యమంత్రి పదవులు కాకుండా బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధిని ముఖ్యమంత్రిని చేయాలనే ఆశయంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ముందుకు సాగుతుందన్నారు. ఆశయ సాధనలో భాగంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పార్టీ సన్నాహక కమిటీలను అభ్యర్థులను నియమించడం జరిగిందన్నారు. ఇటీవల విజయవాడ కేంద్రంగా సుమారు 100 కులాల ప్రతినిధులు నాయకులతో ప్రత్యేక సదస్సు నిర్వహించి జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు సమన్వయం చేసేలా సీట్లు కేటాయించాలని పరిపాలనలో ప్రతినిధులుగా వారందరినీ భాగస్వాములు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

(మిగతా 2లో..)



### మూడు రాష్ట్రాలకు నిలిచిన రాకపోకలు

చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ప్రాంతాన్ని గోదావరి, శబరి నదులు ముంచెత్తాయి. వరదలతో చింతూరు, వరరామచంద్రాపురం, కూనవరం మండలాల్లో సుమారు 115 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. భారీ వరదల కారణంగా గత ఐదు రోజులుగా ఏపీ, తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్‌కు జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. చట్టి, సింగన్నగూడెం గ్రామాల మధ్య ప్రధాన రహదారి.. చింతూరు నుంచి ఒడిశా వైపు వెళ్లే హైవేపై నిమ్మలగూడెం, కుయ్యుగూరు మధ్య వరద చేరడంతో రాకపోకలు స్తంభించాయి. కూనవరం, వరరామచంద్రాపురం మండలాల మధ్య శబరి నదిపై ఉన్న వంతెన పూర్తిగా మునిగిపోయింది. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లోకి సుమారు 20 వేల మంది వరద బాధితులు చేరుకున్నారు.

# 'పిఎస్ఎల్‌విసి-56' విజయవంతం

## కక్షలోకి చేరిన 7 సింగపూర్ ఉపగ్రహాలు

### ఇది పూర్తి వాణిజ్య ప్రయోగం



సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా) : తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి ఇస్రో ఆదివారం మరో వాణిజ్యపరమైన రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. సరిగ్గా ఉదయం 6.31 గంటలకు మొదటి ప్రయోగ వేదికపై నుండి పిఎస్ఎల్‌విసి-56 (పోలార్ సాటిలైట్ లాంచ్ వెహికల్) రాకెట్ ద్వారా సింగపూర్‌కు చెందిన డిఎస్-సార్ ఉపగ్రహంతోపాటు మరో ఆరు నానో ఉపగ్రహాలను భూమి నుంచి 535 కిలోమీటర్ల లోఎర్త్ కక్ష్యలో నిలిపింది. ఈ ఏడు ఉపగ్రహాల బరువు 442.5 టన్నులు మాత్రమే. తక్కువ బరువుగల ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న కారణంగా కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్లు లేకుండా ఈ రాకెట్‌ను శాస్త్రవేత్తలు నిర్మించి ప్రయోగించారు. కోర్ అలాన్ తరహాలో ఇది 17వ ప్రయోగం. సింగపూర్‌కు చెందిన ఏడు ఉపగ్రహాలలో డిఎస్ ఎస్ఆర్ ముఖ్యమైనది. సింగపూర్‌లోని ఎస్‌టి ఇంజనీరింగ్ వారు దీన్ని రూపొందించారు. అక్కడి స్పేస్ ఏజెన్సీతో కలిసి రూపొందించిన ఈ ఉపగ్రహం రాత్రి పగలూ స్పష్టమైన చిత్రాలు తీసి శాస్త్రవేత్తలకు పంపించే సామర్థ్యం కలిగి ఉంది. ఒక మీటరు రిజల్యూషన్‌తో ఫొటోలు తీయగలదు. దీన్ని రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌గా అక్కడ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. పిఎస్ఎల్‌విసి-56 ద్వారా ప్రయోగించిన వాటిలో నాన్ యంగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ (ఎన్‌టియు)కు చెందిన ఆర్కేడ్, వెలాక్స్ ఎఎం, స్కూబ్-2, ఎలైనా ప్రయివేట్ లిమిటెడ్‌కు చెందిన ఒఆర్‌బి-12, స్ట్రైడర్, ఎన్‌యుఎస్‌కు చెందిన గెలాసియా-2, సింగపూర్‌లోని న్యూస్పేస్ ప్రయివేట్ లిమిటెడ్‌కు చెందిన నులియన్ ఉపగ్రహాలు ఉన్నాయి.

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో త్వరలో...

# రాజకీయ పార్టీ ఆవిర్భావం

ప్రజలారా మద్దతు ఇవ్వండి... బీసీ అభ్యర్థిని సీఎం చేద్దాం..

పార్స్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం...

(వివరాలు 5లో..)

# పాక్‌లో పేలుడు - 39మంది మృతి

**120 మందికి గాయాలు**

**జెయుఐ-ఎఫ్ సదస్సు రక్తసిక్తం**



ఇస్లామాబాద్ : ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దును ఆనుకుని ఉన్న పాకిస్తాన్‌లోని ఖైబర్‌పంక్తూన్‌ఖవా (కెపి) ప్రావిన్స్‌లోని బజౌర్ జిల్లా ఖర్ పట్టణంలో జమాతే ఉలేమా ఇస్లామ్-ఫజిల్ (జెయుఐఎఫ్) నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో భారీ పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 39మంది మరణించగా, 120మంది గాయపడ్డారు. వీరిలో 17 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. జెయుఐ-ఎఫ్ అనేది పాకిస్తాన్‌లో దియోబండ్ సున్నీ తెగకు చెందిన ఒక రాజకీయ పార్టీ. ఆ పార్టీ కార్యకర్తల సమావేశం జరుగుతుండగా ఈ దారుణం చోటుచేసుకుంది. ఈ విషయాన్ని కెపి ఆపద్ధర్మ సమాచార శాఖ మంత్రి ఫిరోజ్ షా జమాల్ ధ్రువీకరించారు.క్షతగాత్రులను పెషావర్, ఇతర ఆస్పత్రులకు హెలికాప్టర్ల ద్వారా తరలించారు. పేలుడు జరిగిన ప్రదేశాన్ని భద్రతా దళాలు సీల్ చేశాయి. సహాయక చర్యల్లో పాకిస్తాన్ సైన్యం, ఇతర విభాగాలు పాల్గొంటున్నాయని జమాల్ తెలిపారు. ఈ పేలుడులో జెయుఐఎఫ్ నేత మౌలానా జియాఉల్లా జాన్ కూడా మరణించినట్లు బజౌర్ జిల్లా అత్యవసర విభాగ అధికారి సాద్ ఖాన్ మీడియాకు తెలిపారు. టెంట్ కింద నిర్వహించిన ఈ సమావేశానికి సుమారు 400 మంది దాకా జెయుఐఎఫ్ సభ్యులు, మద్దతుదారులు హాజరైనట్లు ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. పెద్ద శబ్దంతో పేలుడు సంభవించిందని, వెంటనే తాను స్పృహ తప్పిపడిపోయానని, తిరిగి మెలకువ వచ్చేసరికి ఎక్కడ చూసినా నెత్తురోడుతున్న వారే కనిపించారని చెప్పారు.



# బహుజన ఏకీకరణ...

(మొదటిపేజీ తరువాయి)
ఇప్పటికే ప్రతి నియోజక వర్గంలోనూ ఏడు కులాలతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో కమిటీలు వలంటీర్లను నియమించామన్నారు రానున్న కొద్ది రోజుల్లో నూతన పార్టీని ప్రకటించి బీసీ అభ్యర్థిని సీఎం చేసేందుకు రాష్ట్రంలోని అన్ని కులాలకు ఆయా ఉప కులాలకు చెందిన ప్రతినిధులతో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానించామన్నారు. బహుజన రాజ్యాధికారం దిశగా జాతులన్నింటిని ఐక్యం చేస్తున్నామని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,మహాత్మ జ్యోతిరావు పూలే కలలు గన్న రాజ్యాధికారం దిశగా పార్స్ ఏకగ్రీవ తీర్మానాలు చేశామన్నారు.గడిచిన మూడు సంవత్సరాలుగా రాజ్యాధికారం ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు ఇప్పటికే సుమారు ఐదు లక్షల 50 వేల మంది మద్దతుదారులతో పార్స్ అభివృద్ధి బాట రాష్ట్రంలో వేసిందని తెలిపారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటికీ పూరిగుడిసెలలో నివసించే నిరుపేదలు అభాగ్యులు ఉన్నారని ఇదేనా స్వతంత్ర ఫలాలు అని ప్రశ్నించారు. చివరకు మణిపూర్ లో జరిగిన ఘటనలకు సైతం బిజెపికి మద్దతిస్తున్న రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు తమ అభిమతాన్ని మరోసారి వెల్లడించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పార్టీలను రానున్న కాలంలో ప్రజలు పూర్తిగా తిరస్కరించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో పాలకుల విధానాలతో ఎస్సీల్లో ఉన్న ప్రధాన మాల మాదిగ కులాలను చిత్రహింసలకు గురిచేసి వారి చావులకు కారణమైన ప్రతినిధులు నేడు రాజ్యమేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి పట్ల ఆయా సామాజిక వర్గాల ప్రజలు పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రంలో అధికారానికి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక హోదా,విభజన హామీల అమలు,స్టీల్ ప్లాంట్ తెస్తాం, రైల్వే జోన్ తేస్తాం, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటామని హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయని దుస్థితిలో ఉందని విమర్శించారు ఈ పాలకులు అభివృద్ధి చేసి ఉంటే రాష్ట్రంలో ఇప్పటికీ ఎందుకు పూరి గుడిసెలలో నిరుపేదలు ఉన్నారో ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ క్రిస్టియన్ ముస్లిం మైనార్టీ లతోపాటు ఓసి సామాజిక వర్గాల్లో ఉన్న బహుజనులు సైతం కలుపుకొని రాజ్యాధికారాన్ని సాధిస్తామని తెలిపారు రాష్ట్రం బాగుండాలని కోరుకునే వారంతా పార్స్ ప్రకటిస్తున్న కొత్త పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో పార్టీలు పెరుగుతున్నాయే తప్ప ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మా పార్టీకి కొన్ని ఆశయాలు ఉన్నాయని ప్రతి సామాజిక వర్గానికి వారేంతో వారికి అంతే వాటా కావాలని కోరుతున్నామన్నారు. మత స్వేచ్ఛ ఉండాలని రెండు వేరువేరు కులాలకు చెందిన వ్యక్తులు వివాహం జరిగితే వారు ఏ కులానికి చెందినవారు నేటికీ తెలియని దుస్థితిలో ఉన్నారని వీరందరినీ సమత కులం గా గుర్తించి వారందరికీ చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు.మహిళలకు 50% రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు చేయడం జరుగుతుందన్నారు. రిజర్వేషన్లు కాదు రిప్రజంటేషన్స్ కావాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఏ పార్టీకి పొత్తు లేకుండా మద్దతు ఇవ్వకుండా 175 సీట్ల లో స్వతంత్రంగా పోటీ చేసి సత్తా చూపిస్తామంటూ సవాలు విసిరారు. ధనిక రాష్ట్రంగా ఉన్న ఆంధ్రా ని పేదరాష్టంగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పోటీ చేసేందుకు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులను సైతం గుర్తించామని వారంతా ఆయా ప్రాంతాల్లో స్థానికంగా విధులు నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. పార్స్ నేషనల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ డాక్టర్ తట్టి అర్జున్ రావు మాట్లాడుతూ .....రాష్ట్రంలో ఏ ఒక్క కులం ప్రాతిపదికన ఏర్పడిన రాజకీయ పార్టీ దేశ చరిత్రలో అధికారంలో వచ్చిన దాఖలాలు లేవన్నారు . ఈ క్రమంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవాలన్న సదుద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించి ప్రజలందరికీ సామాజిక వర్గాల వారీగా న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. 2024 లో అన్ని నియోజకవర్గాలలో పోటీ చేస్తామని తప్పకుండా విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన కులాలు తప్ప మిగిలిన అన్ని కులాలు బీసీ అభ్యర్థిని సీఎంగా కావాలని కోరుతూ ముక్తకంఠంగా ప్రకటిస్తున్నామని తెలిపారు. పూలే అంబేద్కర్ ఆశయ సాధన లక్ష్యంగా బహుజన రాజ్యాధికారం దిశగా పార్స్ అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్రంలో ప్రభంజనాన్ని రాష్ట్రంలో సృష్టించబోతుందని ప్రజలు మద్దతు ఇచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రంలో చాలా సామాజిక వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పొందే అవకాశం రాలేదని అన్ని కులాలకు ప్రాతినిధ్యం పార్స్ లక్ష్యమని, బీసీని సీఎం చేయాలనే మా నినాదం ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ప్రతినిధులు వివరించారు . ఈ కార్యక్రమానికి పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్ అధ్యక్షత వహించగా, పార్స్ రాష్ట్ర అధికార ప్రతినిధులు, స్టేట్ కోఆర్డినేటర్లు కె విజయ, కె.చంద్రశేఖర్ ,కె.వరప్రసాదరావు , ఎస్ కే అస్లాం, సి మహేశ్వరి,కుసుమ భోగరాజు ,కె.రవికుమార్, డాక్టర్ స్వామి, టీ ప్రతాప్ కుమార్ గురజాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులకు నాయకత్వం శిక్షణా కార్యక్రమం ముగింపు



ఆగిరిపల్లి , ప్రజాపాలన ప్రతినిధి :మండల పరిధి తోటపల్లి గ్రామ శివారు గల హీల్ పాఠశాలలో గత ఆరు రోజులు(24.7.23 నుండి 29.7.23)గా ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన 200 ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు రెసిడెన్షియల్ పద్ధతిలో ,పాఠశాల నాయకత్వం శిక్షణ కార్యక్రమం శనివారం ముగింపు సభ నిర్వహించారు. ఈ సమావేశమునకు కోర్స్ డైరెక్టర్ సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ బి .విజయభాస్కర్ మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాయకత్వానికి ఈ శిక్షణ ప్రాణం పోస్తుందని శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయుడు సమర్థవంతమైన పనితీరును చూపగలరని అన్నారు. స్వీయ క్రమశిక్షణ, అధికార రహిత పరిపాలన, టీం లీడర్షిప్ మొదలగు అంశాలపై శిక్షణ పొందడం జరిగిందని,ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి పి. శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రతి ప్రధానోపాధ్యాయుడు చక్కటి నాయకత్వ ప్రతిభతో ,ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా నిర్వహించాలని, నాడు, నేడు పనులు అందరి సమన్వయంతో అతి త్వరలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన ప్రధానోపాధ్యాయులు, ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగమైనదని పేర్కొంటూ, చక్కటి భోజనము ,వసతి కల్పించినందుకు హీల్ పాఠశాలకు .రు 1,11,999/- లు డొనేషన్ ఇచ్చినట్లు తెలిపారు. హీల్ పాఠశాల డైరెక్టర్ అజయ్ మాట్లాడుతూ మీ విరాళం పాఠశాల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా సమగ్ర శిక్ష ఏఎంఓ భాస్కర్ కుమార్, కృష్ణాజిల్లా ఏఎంఓ శ్యామ్, రాష్ట్ర విద్యాశాఖ పరిశీలికురాలు మాధవి లత, కోర్స్ అబ్జర్వర్ అంకిత, హిమంచి, ముసునూరు, చాట్రాయి మండల విద్యాశాఖ అధికారులు, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుంది: ఫాదర్ లూయిస్‌రాజు




గుడివాడ : మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్ల వల్ల రాజ్యాంగ ఉలంఘన జరుగుతుంది మహిళలను నగ్నంగా ఊరేంగిస్తు మానవ హక్కులను కాలరాస్తున్నరని వాటిని అరికట్టి శాంతిభద్రతలు నెలకొనెల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ గుడ్‌మెన్‌పేట విచారణ(ఆర్‌సియం-2) విచారణ గురువు ఫాదర్ మందపాటి లూయిస్‌రాజు అధ్వర్యంలో 20గ్రామల ప్రజలతో శాంతి ర్యాలీని నిర్వహించారు. ఆదివారం గుడ్‌మెన్‌పేటలో అవిలాపూరి చిన్న తేర్జిమ్మ(ఆర్‌సియం-2) ఆధ్వర్యంలో స్థానిక కొతిబోమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి శాంతి ర్యాలీని బసుస్టాండు, మార్కెట్ సెంటర్‌ల మీదుగా నెహ్రుచౌక్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ లూయిస్‌రాజు మాట్లాడుతూ మణిపూర్‌లో క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన కుకీ తెగల వారిపై ప్రత్యర్థులు చేస్తున్న మారణ కాండపై కేంద్ర, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మనదేశంలో విభిన్న మతాలు, విభిన్న సంస్కృతులు కల్గిన భారతదేశంలో నేడు రాజ్యాంగ, మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించడం, పాశవికంగా అఘాయిత్యాలకు పాల్పడటం యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో హోలీక్రాస్ సూపిరియర్ సిష్టర్ మేరికోవిలా, కౌన్సిల్ సభ్యులు బేజం సువర్ణరాజు, తోట బేనర్జీ, డెక్క భూషణం, మెండు జోజిబాబు, నేతల గాంధీ, దళిత నాయకలు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకార్, మెండ కిరణ్‌కుమార్, ఉపదేశులు, సిష్టర్లు, యూత్ సభ్యులు, మరియదళం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న చీరాల ఎమ్మెల్యే బలరామ్



చీరాల, జూలై 30, ప్రజాపాలన : ఒంగోలులోని సుందరయ్య భవన్ రోడ్ లో, నూతనంగా ఏర్పాటు చేసిన, స్టార్ ఎం.ఆర్.ఐ.స్కానింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో, చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి పాల్గొన్నారు. మాజీ మంత్రి ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ లతో కలిసి, ప్రారంభోత్సవ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వీరితో పాటు, మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ఒంగోలు నగర మేయర్, వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధి బుచ్చేశ్వరరావుకు టిడిపి ఇన్చార్జి కొండయ్య పరామర్శ



చీరాల, జూలై 30, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ పరిధిలోని, చీరాల మండలం, దేవాంగపురిలో, మాతృ వియోగం పొందిన తెదేపా నాయకులు సిద్ధి బుచ్చేశ్వరరావును, తెలుగు దేశం పార్టీ చీరాల నియోజక వర్గ ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య పరామర్శించారు. బుచ్చేశ్వరరావు మాతృమూర్తి భవాని మృతి పట్ల, సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులకు, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.భవాని పార్థివ దేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. చీరాల నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి ఎం.ఎం.కొండయ్య తో పాటు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు , షేక్ యాసిన్, యువనేత యం.అమర్నాధ్, శివయ్య, తదితరులు ఉన్నారు.

## విద్యావంతునికి పట్టభద్రుల సంఘ ఘన సన్మానం





వేటపాలెం, జూలై 30, ప్రజాపాలన : వేటపాలెంలోని అతి సామాన్య కుటుంబం నుండి, అత్యున్నత విద్యావంతుడిగా ఎదిగిన, విద్యార్థి సయ్యద్ అసిఫ్ సి.ఏ.విద్యలో పట్టా పొందిన సందర్భంగా, వారికి జీవీకేసీ ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో, విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. 2018లో ఇంటర్మీడియట్ లో, జిల్లా స్థాయిలో మొదటిర్యాంక్ సాధించిన అసిఫ్ లో ఉన్న పట్టుదల, లక్ష్యం గుర్తించిన తండ్రి భాషా, తన పేదరికం బిడ్డకు తెలియకుండా చేసిన కృషికి తగ్గట్టుగా, అసిఫ్ కూడా అంతే పట్టుదలగా కష్టపడి చదివి, ఛార్టర్డ్ అకౌంటెంట్ విద్యలో పట్టా పొందాడన్నారు. ఛార్టర్డ్ అకౌంటెంట్ విద్యాభ్యాసాన్ని 5సంవత్సరాల కాలపరిమితిలో సాధించటం ఎంతో సంతోషమని, సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ, కృషి, పట్టుదల ఉంటే లక్ష్యం చేరుట సులభం, అందుకు అసిఫ్ ఆదర్శం అని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. సంఘ సభ్యులు, ఐటీడీఏ - శ్రీశైలం ప్రాజెక్ట్ ఫీల్డ్ ఆఫీసర్, షేక్ కమృద్దిన్ మాట్లాడుతూ, అసిఫ్ వేటపాలెంలోని ప్రతి విద్యార్థికి, ఒక స్ఫూర్తి దాయకుడని, తల్లిదండ్రులకు, మంచి పేరు ప్రఖ్యా తులు తెచ్చాడన్నారు. ఆశ్రమ నిర్వాహకులు రాఘవేంద్రస్వామి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తన జిహ్వానే లక్ష్యంగా మలుచుకొని, ఉన్నత శిఖ రాలకు చేరుకోవాలన్నారు. అదేవిధంగా కన్న తల్లి తండ్రులకు, పుట్టిన గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి సేవలు అందిస్తూ, అందరికి ఆదర్శప్రాయంగా ఉండాలన్నారు. కోశాధికారి సజ్జా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, సంఘం ద్వారా సన్మానం పొందిన అసిఫ్, ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తిదాయకం కావాలన్నారు.సంఘ అధ్యక్షులు, సభ్యులు చిరంజీవి అసిఫ్‌కు పూలమాల వేసి,శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత అసిఫ్ మాట్లాడుతూ, నాకు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సత్కారం, నేను చేసిన కృషి కంటే కూడా, వారు ఇచ్చిన గౌరవం, నా తల్లి దండ్రులకు దక్కినట్లుగా భావిస్తూ, నా జీవితంలో వేటపాలెంకు సేవలు అందిస్తూ వుంటానని, అదే విధంగా చదువు కొనే రోజుల్లో పట్టభద్రుల సంఘం విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలకు, సహకారం అందిస్తుంటానన్నారు.కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్, కోశాధికారి సజ్జా శ్రీధర్‌రావు, సంఘం సహాయ కార్యదర్శి చుండూరు నాగాంజనేయులు, ఆశ్రమ నిర్వాహకులు రాఘవేంద్రస్వామి, సభ్యులు షేక్ కమృద్దీన్, నాగరాజ్, ప్రత్తి శరత్ బాబు, చుండూరు మురళీ కృష్ణ, రావి మస్తాన్ రెడ్డి, గుడుమూటీ శేఖర్‌బాబు, గ్రామ పేశిమం కరీం, షేక్ అనిఫ్, షేక్ షఫీ, పూల శ్రీనివాసరావు, చోడెం శ్రీనివాసరావు, సేవాశ్రమం సేవక్ సుబ్రహ్మణ్యం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నిండు కుండల్లా సాగర్ ప్రాజెక్టులు

నిజామాబాద్, జూలై 30:తెలంగాణలో భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు భారీ వరద వస్తుండటంతో శ్రీరాంసాగర్ 26 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఇక గోదావరిపై ఉన్న ప్రాజెక్టులన్నీ నిండుకుండల్లా మారిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు... గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇందులో భాగంగా... నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తారు. సుమారు 2,22,216 క్యూసెక్కుల నీరు వస్తుండడంతో డ్యాం అధికారులు ముందుజాగ్రత్తగా 26 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యం 90 టీఎంసీలు( 1091 అడుగులు నీటిమట్టం) కాగా.. ప్రస్తుతం 75 వేల టీఎంసీల ( 1087.7 అడుగుల నీటిమట్టం) నీరు ఉంది. ప్రాజెక్టులోకి వరద మరిత పెరిగే అవకాశం ఉంది.మరోవైపు నిజాంసాగర్ ప్రాజెక్టు కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. నాలుగు గేట్లు ఎత్తి నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. 26,800 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1405 అడుగులు కాగా ప్రస్తుతం 1403 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 14.568 టీఎంసీల నీరు నిలువ ఉందని అధికారులు తెలిపారు. పరివాహక ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.లోయర్ మానేరు జలాశయానికి భారీగా వరద చేరింది. ఎల్ఎండీ పూర్తి స్థాయి నీటిమట్టం 24.034 టీఎంసీలు కాగా ప్రస్తుతం 16 టీఎంసీల నీరు ఉంది.రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వరద బాధిత ప్రాంతాలలో ముమ్మరంగా సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని సీఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు భారీ వర్షాలు, వరదల జిల్లాల్లో చేపట్టిన సహాయ, పునరావాస చర్యలు, ముందు జాగ్రత చర్యలపై సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఖమ్మం పట్టణానికి వెంటనే ఒక ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని, బూరుగుంపాడు కు హెలీకాప్టర్ ను వెంటనే పంపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ఆదేశాల మేరకు వెంటనే ఈ బృందాలను పంపిస్తున్నామని తెలియచేసారు. వరద పీడిత ప్రాంతాలలతోపాటు ప్రయాణికులు చిక్కుకున్న రైల్వే స్టేషన్లు, బస్టాండులు, రహదారులలోనూ సహాయ కార్యక్రమాలను చేపట్టాలని స్పష్టంచేశారు. జిల్లాలకు అవసరమైన బ్లాంకెట్లు, దుప్పట్లు, అదనపు మందులను పంపించడం జరుగుతుందని తెలిపారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటివరకు జిల్లా కలెక్టర్లు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం సమష్టిగా కృషి చేశారని అభినందించారు. అదేమాదిరిగా రానున్న రోజుల్లో కూడా జిల్లాలో అన్ని శాఖల అధికారులతో టీమ్ వర్క్ చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్.పి.లు జిల్లా కేంద్రంలో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల వల్ల చేపట్టాల్సిన ముందుజాగ్రత్త చర్యలపై, ప్రధానంగా జలపాతాలు, మత్తడి పోసే చెరువుల వైపు వెళ్లకుండా ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని అన్నారు.జిల్లాల్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులు, ప్రయివేటు ఆసుపత్రులన్నీ 24 గంటలు తెరచి ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు.

## గద్దపాకలో నేడే పౌర హక్కుల దినోత్సవం




శంకరపట్నం జూలై 30 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో నేడే సోమవారము సివిల్ రైట్స్ డే నిర్వహించనున్నట్లు శంకరపట్నం తహసిల్దార్ గూడూరి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ పౌర హక్కుల దినోత్సవంకార్యక్రమంలో అంటరానితనం, అస్పృశ్యత, అసమానత అనే అంశాలపై అవగాహన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు, గ్రామ ప్రజలు హాజరుకావాలని తెలిపారు.

## 'యువగళం' పాదయాత్రలో లోకేష్ తో డాక్టర్ చదలవాడ, టిడిపి నాయకులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 30 (ప్రజాపాలన ప్రతినిధి.): యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ తో నర్సాపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరుణ్ బాబు మరియు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జివి ఆంజనేయులు, య రపతినేని శ్రీనివాసరావు , ఆలపాటి రాజా నక్క ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర ఉమ్మడి ప్రకాశం జిల్లాలోకి ప్రవేశించిన సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ నుంచి డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అద్దంకి నియోజకవర్గానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.కొద్దిసేపు లోకేశ్ వెంట నడిచారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు లోకేశ్ చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు.టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్,మైనార్టీ నాయకులు మీరవాలి,మహిళ నాయకులు దాసరి ఉదయ్ శ్రీ,కనుమూరి లక్ష్మీ పాదయాత్రలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

## దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలి

**ఉషారామ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలో జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు**



గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, దేశ ప్రగతిలో భాగస్వాములవ్వాలని జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన ఉషారామ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మొదటి గ్రాడ్యుయేషన్ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేసిన అనంతరం జేఎన్టీయూకే వీసీ డాక్టర్ ప్రసాదరాజు ప్రసంగిస్తూ విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఉషారామ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అనిల్ సుంకర మాట్లాడుతూ, తమ కళాశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధన అందిస్తున్నామని తెలిపారు.ఉషారామ ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకేఎస్వీ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన భవిష్యత్తుకు రూపశిల్పులం మనమేనని, మనం తీసుకునే నిర్ణయాలే మన జీవన గమనాన్ని నిర్దేశిస్తాయని అన్నారు. తల్లిదండ్రులు, టీచర్లు, మార్గదర్శకుల సహకారాన్ని విస్మరించకుండా జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. తమ విద్యార్థుల విజయం పట్ల తాము నిరంతర గర్విస్తూ ఉంటామని డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషారామ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరెక్టర్ డాక్టర్ కె. రాజశేఖరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైసీపీలో చేరిక



కారంపూడి...జులై30..ప్రజాపాలన... ప్రతినిధి :కారంపూడి మండలం నరమాలపాడు గ్రామానికి చెందిన కారసాల. రమేష్, కారసాల. వెంకటేశ్వర్లు, పగిడి. వెంకటేష్ ల ఆధ్వర్యంలో యాదవ కులానికి చెందిన 25 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరారు. ఆదివారం ఎంపీపీ మేకల. శారదశ్రీనివాసరెడ్డి, నరమాలపాడు వైసీపీ నాయకులు రామడుగు. సైదారావు, సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుపతి రావు, కిరణ్ ల ఆధ్వర్యంలో 25 కుటుంబాలకు చెందిన యాదవ సంఘం నాయకులు మాచర్ల లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాచర్ల ఎమ్మెల్యే పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి ల సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపి పంగులూరి. చినవెంకటనరసయ్య, వైసీపీ నాయకులు చిరుమామిళ్ల. బుచ్చయ్య, కారంపూడి మైనారిటీ నాయకులు మస్తాన్, తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాపారులపై కక్ష కట్టిన ఎమ్మెల్యే ముదునూరి



నరసాపురం, జులై 30 (ప్రజాపాలన ప్రతినిధి) :వ్యాపారుల ఎదుగుదలను సహించలేని స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు పట్టణంలో అభివృద్ధి పేరుతో గత నాలుగేళ్లుగా ప్రతి సంవత్సరం షాపులు కొట్టివేస్తూ వ్యాపారులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు విమర్శించారు. ఆదివారం స్థానిక రాయపేటలోని ఆయన నివాసంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాధవనాయుడు మాట్లాడుతూ స్థానిక స్టీమర్ రోడ్డులో డ్రైనేజీ నిర్మాణం పేరుతో మూడోసారి షాపులు కొట్టివేయటంపై షాపు యజమానులు మున్సిపల్ కమిషనరుకు అభ్యంతరం తెలుపగా దీనిపై కమిషనరుతో చర్చలు జరిపగా ఒక్క అడుగు లోపలికి తొలగిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని దీని ప్రకారమే శనివారం షాపులు కొట్టివేశారని కానీ ఎమ్మెల్యే ఒత్తిడితో అర్ధరాత్రి భారీ పోలీసు బలగాలతో, మున్సిపల్ అధికారులు మళ్ళీ మార్కింగ్ వేసి తొలగించడానికి ప్రయత్నం చేశారని అన్నారు. అన్యాయంగా షాపులు కొట్టటానికి వీలులేదని కోర్టు ఉత్తర్వులు వున్నాయని మున్సిపల్, పోలీసు అధికారులకు చూపించినా అధికార మదంతో ఎమ్మెల్యే అండతో పోలీసులు వీధి రౌడీల్లా వ్యవహరించి తనపై, తన కార్యకర్తలపై పోలీసు జులుం చూపించి అక్రమంగా అరెస్టు చేసి షాపుల ముందు అరుగులను తొలగించారని తెలిపారు. ఎమ్మెల్యే ఉద్దేశ్యపూర్వకంగా కక్షకట్టి నియోజకవర్గ అభివృద్ధిని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. నాలుగేళ్ళ పాలనలో మూడు సార్లు డ్రైనేజీలు కొట్టించిన ఘనత ఎమ్మెల్యే ప్రసాదరాజుదేనని అన్నారు. గోదావరి ఒడ్డున ప్రభుత్వ నిబంధనల ప్రకారం వంద అడుగుల లోపలకు ఇళ్ళ నిర్మాణం వుండాలని కానీ ఎమ్మెల్యే ప్రసాదరాజు అక్రమంగా ఇంటి నిర్మాణం చేశారని రూల్సు మాట్లాడే అధికారులకు ఆనిర్మాణాన్ని కూల్చే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రసాదరాజు రాజకీయ, ఆర్థిక అభివృద్ధికోసం జిల్లా కేంద్రాన్ని భీమవరానికి తాకట్టు పెట్టారని తన వ్యక్తిగత లబ్దికోసం ఎన్ని దుర్మార్గాలు చేయడానికైనా ఆయన వెనుకాడరని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనపై ఇప్పటికే 13 కేసులు పెట్టారని ఎమ్మెల్యే తనపై కేసులు పెట్టించి భయపెట్టాలని చూస్తున్నారని కేసులకు భయపడేది లేదని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని, ప్రజలకు న్యాయం జరిగే వరకు ఎంతవరకు అయిన వెళతానని మాధవనాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, మాధవనాయుడు అనుచరులు పాల్గొన్నారు.

## మహిళలను మహా శక్తిగా తయారు చేస్తాం: రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా గండేపల్లి జులై 30: మహిళలను మహాశక్తిగా తయారుచేసి అన్ని రంగాల్లో మహిళలను ముందుకు తీసుకువెళ్లాలని ఉన్నత ఆశయంతో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మినీ మేనిఫెస్టో తీసుకొచ్చారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం రామయ్య పాలెం గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు మినీ మేనిఫెస్టోలో పొందుపరిచిన మహాశక్తి పథకాలను వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. గండేపల్లి సింగరంపాలెం ప్రధాన రహదారి పెద్ద పెద్ద గుంతలతో ఆకు మడులను తలపించడంతో మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో రోడ్లపై ఆకు నూర్చి రోడ్లు వేయాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ మహాశక్తి కార్యక్రమం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో మహిళా సోదరీమణులు రథయాత్ర చేసుకుంటూ మహిళలకు ఆడబిడ్డ నిధి నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతామందికి సంవత్సరానికి 15000 రూపాయలు, కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళా మూర్తులు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి మహత్తర పథకాలను మహాశక్తి పథకంలో రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, అడబాల భాస్కరరావు, దాపర్తి సీతారామయ్య, కుంచె రామకృష్ణ వెలమాటి కాశి,,కోట సత్యవతి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, పోలినాటిధర్మానందకుమారి, శ్రీదేవి ఏలాటి అమ్మాజీ, గెద్దాడ సత్యవేణి, రాపాక లక్ష్మి, చెక్క మరియా, తిప్పన సత్యవతి, పాలచర్ల సత్యనారాయణ, బోండా శ్రీనుబాబు, గోరిజాల వెంకన్న దొర, గొల్లవిల్లి అన్నవరం, చాగంటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, చంద్రాల మల్లేశ్వరరావు, వెంపాటి సతీష్, అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లక్ష్మణేశ్వరంలో తెదేపా మహిళాశక్తి కార్యక్రమం



నరసాపురం, జూలై 30 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో మహిళల కొరకు ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన మహాశక్తి పథకాన్ని ప్రజలకు వివరిస్తూ ఆదివారం నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పలువురు మహిళా నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ మహాశక్తి కార్యక్రమంలో మహిళలకు అమలుచేయనున్న పథకాలను ప్రజలకు వివరించారు. మహిళల అభ్యున్నతి కోసం రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వాతాడి ఉమా మహేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, సంకు భాస్కర నాయుడు, పెచ్చేటి శ్రీనివాసు, పిల్లి రామాంజనేయులు, వెన్నా బాబూరావు, కోలపర్తి వెంకటేశ్వర్లు, బిల్లు బ్రదర్స్, కడలి మోహన్, దొంగ మురళి, పులపర్తి శివకృష్ణ, దివి పూర్ణచంద్రరావు, దివి పుల్లారావు, కుక్కల గణేష్, కౌరు కిషోర్, నున్నబోయిన సత్యనారాయణ, జండా రాజు, ఏలూరి సత్యనారాయణ, కొండ రామకృష్ణ, శంకరపు వెంకటేశ్వర్లు, పెండ్ర శ్రీనివాస్, తిరుమాని హేమంత్, కొలచన పద్మ, తిరుమాని నాగమణి, తిరుమాని శశిదేవి, బోరా చిన్నయమ్మ, బర్రె రామలక్ష్మి, దొంగ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ ఉద్యమంలో చారు మజుందార్ పాత్ర ఎనలేనిది!



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట మండలం గోవింద పురంలో జక్కంపూడి రాజు అధ్యక్షతన నగ్జల్బరీ నిర్మాత కామ్రేడ్ చారు మజుందార్ 51వ వర్ధంతి సభ జరిగింది. సిపిఐ ఎంఎల్ పార్టీ ఏర్పాటు చేయడంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు.విప్లవ వామపక్ష ఉద్యమంలో చారు మజుందార్ రివిజనిష్ఠులకు గుణ పాఠం చెప్పేలా రైతాంగ ప్రతిఘటనాఉద్యమం నిర్మించారని రాజు తెలిపారు. మతోన్మాద ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా చారు మజుందార్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. పార్లమెంటులో అటవీ సంరక్షణ చట్టం ఆమోదింప చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని రారు కోరారు. మణిపూర్లో గిరిజన మహిళలపై జరిగిన దాడి ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల స్థలాల మోసాల పై ధ్వజమెత్తిన జనసేన మండల మహిళ కన్వీనర్ రాజ్యలక్ష్మి



గోకవరం జులై 30 ప్రజా పాలన: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం బావాజీపేట. గుమ్మళ్ళ దొడ్డి. వేదురుపాక గ్రామాల్లో జగనన్న ఇళ్ల స్థలాలు నిరుపయోగంగా ఉన్న ప్రదేశాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించిన తీరు పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల స్థలాలు పొందిన వారు ఇంటికి వెళ్లే మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న వైసీపీ నాయకులు తీరుపై జనసేన మహిళా కన్వీనర్ తీవ్ర విమర్శలు చేశారు. గుమ్మల్ల దొడ్డి పంచాయతీ పరిధిలో ఉన్న జగనన్న ఇళ్ల స్థలాల ప్రదేశాన్ని జనసేన మండల మహిళ కన్వీనర్ చల్లా రాజ్యలక్ష్మి జనసైనికులతో వీర మహిళలతో ప్రదేశాన్ని సందర్శించి అక్కడున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై నిరసన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకులకు వెళ్లడానికి కూడా సరైన మార్గం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఇళ్ల స్థలాల్లో ఉన్న కొంతమంది ఇళ్లను నిర్మించుకొని అక్కడే పిల్లాపాపలతో జీవనం కొనసాగుతున్నప్పటికీ వసతులు లేని కారణంతో వెళ్లడానికి అక్కడినుండి బయటికి రావడానికి కూడా మార్గం లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ సమస్యను పరిష్కరించాలంటూ జనసేన మండల వీర మహిళ కన్వీనర్ రాజ్యలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . సౌకర్యాలు లేకుండా ఇళ్ల స్థలాలు ఇచ్చిన జగనన్న ప్రభుత్వాన్ని విమర్శించారు. తక్షణమే జగనన్న ఇళ్ల స్థలాలు కేటాయించిన ప్రదేశంలో ఉన్న సమస్యలపై ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 31, జులై 2023

# మౌనం వీడు భారతీ!

మనకు నోబెల్ బహుమానం రావలసిందే. మణిపూర్ ఘోరకలి దానికి జోతలిడి స్వాగతించవలసిందే. విశ్వగురువులమని మనకు మనమే భుజకీర్తులు తొడుకుంటున్న మనం విషనాగుల వలె అకృత్యాలకు హారతి పట్టవలసిందే. స్విట్జర్లాండ్ ఆఫ్ ఇండియాగా కీర్తిస్తున్న మణిపూర్, సెవెన్ సిస్టర్స్ ఆఫ్ ఇండియాలో భాగమైన మణిపూర్ ఇప్పుడు తగలబడుతున్నది. ప్రపంచం ముందు అంగాంగ ప్రదర్శనకు వేదికైంది. మన్నించు తల్లీ భూమి భారతి.. మన్నించు. 'ఆడదంటే భోగ వస్తువు కాదురా.. ఆడజన్మ అంటే నీ సేవ కొరకే లేదురా' అని ఎలుగెత్తి గళమెత్తిన నోళ్లు అచేతనమై ఉగ్గపట్టి ఏడుస్తున్నయ్. సర్వ ప్రపంచం ముందు భారతావనిని మణిపూర్ పవిట చాచి అర్థిస్తున్నది. తమకింత న్యాయం చేయమని ప్రార్థిస్తున్నది.దేశం కోసం ప్రాణం ఒడ్డేందుకు సిద్ధపడి కార్గిల్ యుద్ధంలో శత్రువు శిరస్సును వంచి.. తుంచిన యోధుడు ఇప్పుడు నిట్టూరుస్తున్నాడు. 'తల్లీ నేను నా దేశాన్ని ప్రాణాలకు తెగించి రక్షించగలిగాను. కానీ, నా దేహ అర్ధభాగమైన నా భార్యను కాపాడలేకపోయాను' అని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు. కన్నుల ముందే కన్న బిడ్డలను వివస్త్రలను చేసి, పశువుల కన్నా హీనాతిహీనంగా తరిమివేసి విషనాగుల వలె కాటేసి చంపుతుంటే గుండెలవిసిపోయాయని ఓ తల్లి శిలాస్తంభమైంది. బిడ్డ కన్నుల నుంచి రాలే ప్రతీ నెత్తురు చుక్కా తన మాంసపు ముద్దను వేపుడు చేసిందని యెద బాదుకుంటున్నదా తల్లి! 'మంటల నుంచి మణిపూర్‌ను రక్షించండీ' అంటూ ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా.. రాజ్‌నాథ్ సింగ్ ఇలా అనేక మందిని వేడుకున్నది. గీతోపదేశం ప్రజ్వలించిన కర్మభూమియని, బుద్ధుడు ప్రబోధించిన పుణ్యభూమియని, మహాత్ముడు ఎగురవేసిన శాంతికపోతమని, అంబేద్కర్ రాజ్య భూమియని ఇలా ఎన్నెన్నో చెప్పుకొన్నాం.. కానీ, అనాథ అయింది మానవత. మనిషిగా పుట్టిన పాపానికి అమానవీయ మానవ సంచారానికి సిగ్గుతో తలవంచుకోవలసిందేనా అబల? మూడు నెలలుగా మణిపూర్ రావణకాష్టమై రగులుతున్నది. అయితేనేమి? అక్కడ అంత జరుగుతున్నా మన ఏలిక యథేచ్ఛగా కర్ణాటకలో ఓట్ల కవాతు చేసిండు. ఇకడ సౌభ్రాతృత్వం గాలిలో కొడిగట్టిన దీపమై కొట్టుమిట్టాడుతుండగా 'స్వేచ్ఛా.. సమానత్వం.. సౌభ్రాతృత్వం' అనే ఆదర్శాలను విప్లవించిన నేల మీద అడుగిడి భారతసుందర దృశ్యాన్ని తనదైన బాణీలో.. తనదైన వాణిలో ఆవిష్కరిస్తూపోతున్నాడు. 'జేజేలు భారతీ.. జయము నీకు.. భారతీ..' కానీ, 'ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమసుమాలు..?' మానవత్వం హిమానీ నదాల్లో గడ్డకట్టుకుపోయిందా? మణిపూర్ భారత్‌లో విలీనమై, స్వరాష్ట్రమై నిలిచిన దగ్గరి నుంచీ అనేకానేక ఘర్షణలు జరిగాయి. అప్పుడెప్పుడూ ఒకరి ప్రార్థనా మందిరాలను మరొకరు ద్వేషించుకోలేదు సరి కదా, పరస్ప రం గౌరవించుకున్న సంప్రదాయమే దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తున్నది. అటువంటిది.. ఏకంగా ప్రార్థనా మందిరాలను కూల్చివేసి, కాల్చివేసే ద్వేషం ఇప్పుడే వెలుగు చూడటం వెనుక కారణం ఏమై ఉంటుంది? డబుల్ ఇంజిన్ సర్కార్ చేష్టలుడిగిపోయిందా? లేక చేయదలచుకున్నది చేసి చూపిస్తున్నదా? మణిపూర్ మనసుకు మాత్రమే తెలుసు. కుకీ గిరిజన తెగ, గిరిజనేతర తెగ మెయితీ. ఈ రెండు తెగలను తెగల మనుషులుగా కాకుండా మతం మనుషులుగా చూస్తూ ఉండటమే మారణహోమానికి హేతువని సర్వప్రపంచం గుర్తించినా ఈ డబుల్ ఇంజిన్ల సర్కారు గుర్తించకపోవటాన్ని ఏమనాలి తల్లీ!'మా బతుకులను ఆగం చేయకండీ.. మణిపూర్‌లో ప్రేరేపిత హింసను అడ్డుకోండి.. కొండకోనల్లో మా బతుకు మేం బతుకుతున్నాం. మా బతుకును మా నుంచి దూరం చేసే శక్తుల నుంచి మమ్మల్ని కాపాడండీ' అని పౌలీన్‌లాల్ హౌకెప్ అనే కుకీ తెగ శాసనసభ్యుడు (కుకీ తెగలోని మొత్తం 10 ఎమ్మెల్యేల్లో బీజేపీకి ఉన్న ఏడుగురు ఎమ్మెల్యేల్లో ఒకరు) ప్రధానిని కలిసి మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నాడు. 'ప్రజాప్రతినిధినైన నేను, సాక్షాత్తు ఎమ్మెల్యే అయిన, నేను రేపు శాసనసభకు స్వేచ్ఛగా వెళ్లే పరిస్థితి లేదు. భారతసైన్యం రంగ ప్రవేశం చేసి మమ్ములను సమయానికి రక్షించి ఉండకపోతే మా తెగ చరిత్రపుస్తకాల్లో నిక్షిప్తమైపోయేది' అని సాక్షాత్తు ప్రజా ప్రతినిధే నిట్టూర్చే కాలం దాపురించింది. 'రెండు నెలల ఆలస్యంగా (మే 3న) ఇద్దరు అబలలను వివస్త్రలను చేసి ఊరేగించిన వీడియోలు ప్రధానికి చేరితే కానీ 'సిగ్గుపడాల్సిన విషయం' అని ప్రకటించి ఊరుకున్నారే కానీ, పరిస్థితిని చక్కదిద్దేందుకు ముందుకురాలేదని ప్రశ్నిస్తున్న హౌకెప్‌కు ఎవరు సమాధానం చెప్పాలి?

# ప్రపంచ ఆకలి-ఉక్రెయిన్ యుద్ధం!

'నల్ల సముద్రం ఒప్పందాలు ఇంక ఎంత మాత్రం అమలులో వుండవు" అని గత నెల 17న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రతినిధి ప్రకటించారు. గతేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన నేపథ్యంలో ఆహార ధాన్యాల సరఫరాపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నివారించేందుకు గతేడాది జులైలో కుదిరిన బ్లాక్ సీ గ్రెయిన్ ఇనీషియేటివ్‌ను నిలుపుచేస్తూ రష్యా నిష్కర్షగా చేసిన ప్రకటన ఇది. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి, టర్కీ అధ్యక్షుడు సమక్షంలో ఇస్తాంబుల్ రష్యా, ఉక్రెయిన్ అధికారులు గతేడాది జులై 22న ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందాన్ని 'ఆశా కిరణం'గా గుటెరస్ అభివర్ణించారు. ఇందుకు రెండు కారణాలున్నాయి. మొదటిది, ఇప్పటికే యుద్ధం జరుపుతున్న రెండు పక్షాల మధ్య కుదిరిన ఈ ఒప్పందం విశేషమైనది. రెండవది, గోధుమలు, బార్లీ, జొన్న, పొద్దు తిరుగుడు విత్తనాలు, పొద్దు తిరుగుడు నూనెలను ప్రధానంగా ఉత్పత్తి చేసేది రష్యా, ఉక్రెయిన్‌లే. పైగా నైట్రోజెన్, ఫాస్పరస్ ఎరువుల ఉత్పత్తి కూడా ఈ రెండు దేశాల నుండి ఎక్కువగా జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు దేశాలు యుద్ధానికి దిగడం వల్ల సరఫరాలకు ఆటంకం కలిగితే ప్రపంచ ఆహార మార్కెట్లపై, ప్రపంచ ప్రజల ఆకలిపై తీవ్ర ప్రభావం వుంటుందని భావించారు.

**ఆకలికి దారి తీస్తున్న ద్రవ్య పెట్టుబడి**

ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ప్రజలు ఆకలితో బాధపడుతున్న నేపథ్యంలో రష్యా 'ఆహారాన్ని ఆయుధంగా మార్చడం' పట్ల తమ దేశం ఆందోళన చెందుతోందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ పేర్కొన్నారు. నిజానికి, ప్రపంచ దేశాల్లో ప్రతి పది మందిలో ఒకరు ఆకలితో బాధపడుతున్నారని, 310 కోట్ల మంది ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం తినలేకపోతున్నారని 'ప్రపంచ దేశాల్లో ఆహార భద్రత, పోషకాహారం పరిస్థితి'పై ఐక్యరాజ్య సమితి నివేదిక (జులై 12, 2023) పేర్కొంది. అయితే ఈ నివేదికలోనే ఒక ఆసక్తికరమైన అంశం వుంది: ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం వల్లనే 2.3 కోట్ల మంది ప్రజలు ఆకలి బాధలను ఎదుర్కొంటున్నారు. అయితే ఆహార మార్కెట్ల వాణిజ్యీకరణ ప్రభావం, కోవిడ్ మహమ్మారి వంటి క్షుద్బాధకు సంబంధించిన ఇతర సూచీలతో పోలిస్తే ఈ సంఖ్య చాలా తక్కువేనని చెప్పాలి. వాస్తవానికి ఆహార కొరతలు వున్నాయని, అయితే "ప్రస్తుత ఆహార సంక్షోభం, సరఫరా సంక్షోభం కన్నా ధరల సంక్షోభమే తీవ్రమైనదని ఆహార మార్కెట్లలో స్పెక్యులేటివ్ కార్యకలాపాలపై అధ్యయనం చేసిన డాక్టర్ సోఫీ వాన్ హులెన్ గతేడాది చివరిలోనే పేర్కొన్నారు. 'బ్లాక్ సీ గ్రెయిన్ ఇనీషియేటివ్' అమలు ఇలా ముగిసిపోవడం నిజంగా విచారించదగ్గదే. కానీ ప్రపంచ దేశాల్లో ఆకలికి ఇదే ప్రధాన కారణం కాదు. ప్రధాన కారణం ఆహార మార్కెట్లలో స్పెక్యులేటివ్ కార్యకలాపాలే. దీనిని యూరోపియన్ ఆర్థిక, సామాజిక కమిటీ కూడా అంగీకరించింది.

**రష్యా ఈ ఒప్పందాన్ని ఎందుకు**



**నిలిపివేసింది?**

ఈ ఒప్పందాన్ని పర్యవేక్షించేందుకు ఐక్యరాజ్య సమితి ఇస్తాంబుల్‌లో సంయుక్త సమన్వయ కేంద్రాన్ని (జెసిసి)ని ఏర్పాటు చేసింది. ఇందులో రష్యా, టర్కీ, ఉక్రెయిన్, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు సభ్యులుగా వున్నారు. క్రిమియా లోని సెవాస్తోపోల్‌లో రష్యాకి చెందిన నల్ల సముద్ర దళంపై ఉక్రెయిన్ దాడి చేయడం (ఈ దాడిలో ఆహార ధాన్యాలు తీసుకెళుతున్న నౌకలు వున్నాయి) వంటి పలు సందర్భాల్లో, షిప్‌మెంట్లపై రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య తలెత్తే ఉద్రిక్తతలను జెసిసి పరిష్కరించాల్సి వచ్చింది. రష్యాపై పశ్చిమ దేశాల ఆంక్షలు కట్టుదిట్టం చేయడంపై ఉద్రిక్తతలు అలాగే కొనసాగుతూ వున్నాయి. ఈ ఆంక్షల కారణంగా రష్యా తన సొంత వ్యవసాయ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు ఎగుమతి చేయలేకపోతోంది. ఐక్యరాజ్య సమితితో చర్చల సందర్భంగా రష్యా తన సొంత వ్యవసాయ వ్యవస్థకు సంబంధించి మూడు అవసరాలను పేర్కొంది. మొదటిది, రష్యా వ్యవసాయానికి ప్రధానంగా ఉపయోగపడే ప్రధాన రుణ, వాణిజ్య బ్యాంక్ అయిన రష్యన్ అగ్రికల్చర్ బ్యాంక్‌ను స్విఫ్ట్ వ్యవస్థకు తిరిగి అనుసంధానించాల్సిందిగా రష్యన్ ప్రభుత్వం కోరింది. గతేడాది జూన్‌లో యూరోపియన్ యూనియన్ ఆరవ ఆంక్షల ప్యాకేజీ ద్వారా స్విఫ్ట్ వ్యవస్థతో బ్యాంక్ బంధం తెగిపోయింది. రష్యన్ వ్యవసాయ బ్యాంక్‌కు సాధారణ లైసెన్స్‌ను యూరోపియన్ యూనియన్ జారీ చేసే అవకాశం వుందని, అలాగే 'బ్లాక్ సీ గ్రెయిన్ ఇనీషియేటివ్'లో భాగంగా ఎగుమతిదారులు చెల్లించినంత కాలమూ అమెరికా డాలర్లలో లావాదేవీలు నిర్వహించేందుకు జెపి మోర్గాన్‌ను ఉపయోగించుకునే అవకాశం బ్యాంక్‌కు వుందని టర్కిష్ బ్యాంకర్ తెలిపారు. రెండవది, గ్రెయిన్ ఇనీషియేటివ్ గురించి మొదటగా చర్చలు జరిగినపుడు, రష్యా నుండి అమ్మోనియా ఎరువుల ఎగుమతి ఒడెసా ఓడరేవు ద్వారానే జరగాలని, అలాగే లాత్వియా, నెదర్లాండ్స్‌లోని సరఫరాల నుండే జరగాలని మాస్కో కోరింది. ప్రపంచంలోని అతి పొడవైన అమ్మోనియా పైప్‌లైన్ టోగ్లియాట్టి-ఒడెసా పైప్ లైన్‌ను తిరిగి తెరవాలన్నదే చర్చల్లో ప్రధాన అంశంగా వుంది. ప్రపంచ మార్కెట్‌లో రష్యన్ అమ్మోనియా అమ్మకాలకు వీలు కల్పించే ఒప్పందంపై గతేడాది జులైలో ఐక్యరాజ్య సమితి, రష్యాలు సంతకాలు చేశాయి. "ఇప్పటికే పశ్చిమ ఆఫ్రికాలో, ఇతర చోట్ల వ్యవసాయాన్ని ప్రభావితం చేసిన తీవ్రమైన ఎరువుల మార్కెట్ సంక్షోభాన్ని సడలించేందుకు సాధ్యమైనవన్నీ మేం చేస్తున్నాం." అంటూ ప్రకటించడానికి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి గుటెరస్ భద్రతా మండలికి వెళ్ళారు. "ఎరువుల మార్కెట్ సుస్థిరంగా లేనట్లైతే, వచ్చే ఏడాది ఆహార సరఫరా సంక్షోభం తలెత్తే అవకాశం వుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రపంచ దేశాలకు ఆహారం లేకుండా పోవచ్చు" అన్నారాయన. ఈ ఏడాది జూన్ 8న, ఖర్కీవ్‌లోని టోగ్లియాట్టి-ఒడెసా పైప్‌లైన్‌లో కొంత భాగాన్ని ఉక్రెయిన్ బలగాలు పేల్చివేశాయి. దీంతో ఈ వివాదంపై ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. నల్ల సముద్రం ఓడరేవులు కాకుండా, రష్యాకు తన అమ్మోనియా ఆధారిత ఎరువులు ఎగుమతి చేయడానికి సురక్షితమైన మార్గం ఇంకోటి లేదు.

మూడవది, యంత్రాలు, విడి భాగాలు దిగుమతి చేసుకునే సామర్థ్యం లేకపోవడం, ఇతర అనేక విదేశీ ఓడరేవుల్లో ప్రవేశించలేకపోవడంతో రష్యా వ్యవసాయ రంగం అనేక సవాళ్ళను ఎదుర్కొంటోంది. వ్యవసాయ రంగానికి సంబంధించి పశ్చిమ దేశాల ఆంక్షల్లో కొన్ని సడలింపులు వున్నప్పటికీ, సంస్థలపై, వ్యక్తులపై ఆంక్షలు రష్యన్ వ్యవసాయ రంగాన్ని మరింత నిర్వీర్యం చేశాయి. పశ్చిమ దేశాల ఆంక్షలను ఎదుర్కొనడానికి రష్యా, ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ఆంక్షలు విధించింది. కొన్ని వస్తువుల ఎగుమతులపై నిషేధం, లైసెన్సింగ్ అవసరాలు పెరగడం (సమ్మిళిత ఎరువులతో సహా, యుద్ధానికి ముందు పేర్కొన్న అవసరాలతో పాటు), ఎగుమతి పన్నులు పెంచడం ఈ ఆంక్షల్లో వున్నాయి. ఇతర దేశాలకు తిరిగి ఎగుమతి చేసే భారత్ వంటి దేశాలకు వ్యూహాత్మక ప్రత్యక్ష అమ్మకాలతో పాటు రష్యా ఈ చర్యలు తీసుకుంది.

జులై చివరిలో, సెయింట్ పీటర్స్ బర్గ్‌లో రెండో రష్యా-ఆఫ్రికా ఆర్థిక, మానవతా వేదిక సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో ఈ అంశాలన్నీ ప్రధానంగా చర్చకు వస్తాయి. సదస్సుకు ముందు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసాతో సమావేశమైన రష్యా అధ్యక్షుడు పుతిన్, ఆఫ్రికా ఖండానికి ఆహార పదార్థాలు, ఎరువులు ఎగుమతి చేయడంలో రష్యా ఎదుర్కొంటున్న సమస్యలను తెలియచేశారు. బ్లాక్ సీ గ్రెయిన్ ఇనీషియేటివ్ గురించి మాట్లాడుతూ, "ఆఫ్రికా ఖండంతో సహా అవసరమున్న దేశాలకు ఆహార ధాన్యాలను సరఫరా చేయడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. కానీ అది అమలు కావడం లేదు." అన్నారు. ఒక్క మాసం లోగా తిరిగి ఈ ఒప్పందం అమలయ్యే అవకాశాలు వున్నాయి. గతంలో నిలుపు చేయబడిన సమయాల్లో ఎప్పుడూ కూడా నాలుగు వారాలను మించలేదు. కానీ ఈసారి, తన సొంత వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేందుకు పశ్చిమ దేశాలు, రష్యాకు ఎలాంటి ఉపశమనం ఇస్తాయో ఇంకా స్పష్టం కాలేదు.ప్రపంచం నలుమూలలా ఆకలి సమస్యతో పోరాడుతున్న లక్షలాదిమంది ప్రజలను కచ్చితంగా ఈ ఒప్పందం అమలు నిలుపుదల దెబ్బతీస్తుంది. అయితే ఇప్పటికే ఆహార మార్కెట్లలో స్పెక్యులేటివ్ కార్యకలాపాల కారణంగా ఆకలితో అలమటిస్తున్న కోట్లాదిమందిపై మాత్రం ఈ పరిణామాల ప్రభావం ప్రత్యక్షంగా వుండబోదు.

# ప్రైవేట్ గురువుల శ్రమ దోపిడీ ఆర్థిక దోపిడి ఇంకెన్నాళ్ళు?



ప్రైవేట్ గురువుల పరిస్థితి దినదిన గండంగా మారింది. యాజమాన్యాలు అందిన. కాడికి దోచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను పిండుకుంటూ ప్రైవేట్ టీచర్లకు అన్యాయం చేస్తున్నారు. ఆర్థిక.శ్రమ దోపిడికి యదేచ్ఛగా పాల్పడుతున్నాయి. సకాలంలో జీతాలు చెల్లించకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు శ్రమ దోపిడీకి పాల్పడుతుంది. పేరెంట్స్ జేబులు పిండి 12 నెలల ఫీజు వసూలు చేసి టీచర్లకు మాత్రం పది నెలల జీతాలను మాత్రమే ఇస్తున్నాయి. ఇది అన్యాయం. దోపిడీ కాదా?? తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రైవేటు గురువులు దోపిడి అంతా ఇంతా కాదు .ప్రైవేట్ యాజమాన్యాలు తమ ఆస్తులను పెంచుకుంటూ ప్రైవేటు గురువులు మాత్రం దోపిడికిచేస్తున్నారు. భద్రత లేని ఉద్యోగంతో దినదిన భయంగా గురువులు జీవితాన్ని వెల్లడిస్తున్నారు. వేతనాలు సరిగ్గా ఇవ్వకుండా అడ్డమైన శ్రమ దోపిడీకి ఆర్థిక దోపిడీకి పాల్పడుతూ యజమాన్యాలు గురువులను ఎంతో మానసిక వేదనకు గురి చేస్తున్నారు. ఈ విద్య సంవత్సరం ప్రారంభమై నెల గడిచిన ఇంకా జూన్ వేతనం ఇవ్వలేదు. గురువుల నెల 5వ తేదీన వేతనాలు బ్యాంకు అకౌంట్ ద్వారా చెల్లించండి. గురువులకు మీ ద్వారా రావలసిన న్యాయమైన హక్కులను వారికీ కల్పించండి ఆ తర్వాత ప్రభుత్వాన్ని ప్రశ్నించండి. పూటకో మాటలు చెప్పి పేరెంట్స్ దగ్గర ఫీజు వసూలు చేసినట్లు కాదు. ఇప్పటికే బుక్స్ పేరుతో, అడ్మిషన్స్ పేరుతో పేరెంట్స్ ని ఆర్థికంగా బాగానే దోపిడీ చేశారు. కానీ ప్రైవేట్ గురువులకు వేతనాలు ఇవ్వడానికియాజమాన్యానికి మనసు రాదు. ఈ విషయాలన్నీ ఇటు పేరెంట్స్ కావొచ్చు గురువులు కావొచ్చు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే జిల్లాలో ఎన్నో కొత్త విద్యాసంస్థలు పుట్టుకొస్తున్నాయ్ రాత్రికి రాత్రి క్యాంపస్ మార్చడం పర్మిషన్ లేకుండా విద్యాసంస్థలు నడపడం తక్కువ జీతం ఇచ్చి అన్ ట్రైనీడ్ వారిని తీసుకోవడం, అర్థంతరంగా గురువులను మధ్యలోనే తొలగించడం లాంటి ఎన్నో అక్రమాలు చేస్తున్నారు. యాజమాన్యాలు డబల్ బెడ్ రూమ్ ఇప్పిస్తాం అని చెప్పే కళ్ళబొల్లి మాటలు గారడీ మాటలు మాట్లాడేముందు గురువులకు రావాల్సిన సమ్మర్ సాలరీ, పిల్లల దగ్గర 12నెలలు పూర్తి ఫీజు వసూలు చేసి గురువులకు మాత్రం 10నెలల వేతనమే అన్యాయం కాదా??. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు కార్పొరేట్ విద్యా సంస్థలు వ్యాపారం గా మార్చి. ప్రైవేట్ ఉపాధ్యాయులను నిలువు దోపిడి. పాల్పడి తమ అక్రమ విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. సరైన గదులుగానీ. అర్హులైన ఉపాధ్యాయులు మౌలిక సదుపాయాలు కానీ లేకుండానే విద్యాశాఖ అధికారులకు లక్షల్లో లంచాలు పుచ్చు కొనిఅక్రమంగా ప్రైవేట్ విద్యా సంస్థలు తమ పర్మిషన్లు పొందుతున్నాయి. సర్కారు విద్యాసంస్థల్ని జిల్లాల విద్యాశాఖ అధికారులే నిర్వీర్యం చేస్తూ అడ్డగోలుగా ప్రైవేట్ విద్యా సంస్థలకు అడిగిందే తడవుగా పరిమిషన్ ఇస్తున్నారు .తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ ఈ అడ్డుకట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది అలాగే ప్రైవేటు ఉపాధ్యాయులకు ప్రతినెల ఐదో తేదీలోగా వేతనాలు చూడాలి అలాగే ప్రతి సంవత్సరం ప్రైవేట్ విద్యా సంస్థల గురువులకు వేతనాలను కూడా పెంచాలి ప్రావిడెంట్ ఫండ్ కూడా పునరుద్ధరించాలి విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ సంస్థలపై తరచూదాడులునిర్వహించాలి. ప్రభుత్వ నిబంధనలు కష్టంగా కచ్చితంగా అమలు చేసేటట్టుగా చూడాలి.

**రావుల రాజేశం లెక్చరర్.**
**కరీంనగర్ 7780185674**

# ఈశాన్యంలో దేశద్రోహం



ఓ పక్క
దేశ విజ్ఞానం
భూఉపరి తలం దాటి,
విను వీధుల్లోంచి దూసుకుంటూ
జాబిల్లికి చేరిపోతోంది!
మరోవైపు అజ్ఞానం
తల నుండి మోకాలికి
అక్కడ నుంచి అరికాలికి జారి,
వనితల్ని వివస్త్రలు చేసి,
వీధుల్లో ఊరేగిస్తూ పైశాచికమవుతోంది!
చంద్రయాన్ విజయానికి
ఉప్పొంగిపోవాలా?
మానవత్వాలు మసకబారుతున్న
ఈశాన్య ఊచకోతలకు
కుంగిపోవాలా?
వాళ్ల వైరుధ్యం
మతమో? తెగో? కావచ్చు!
అలాని, ఏకంగా
తలలే తెగాలా?!
ఎవరి పట్టు కోసమో?
ఆకుపచ్చని నేలపై
నెత్తుటి మరకలు చిందాలా?!
అమాయక గిరిజనం
బలిదానాలు కావాలా?
అడవి బిడ్డల్లో
అలజడులు రేపి
మానభంగాలు చేసేసి
ఊపిర్లు తీసేశాక కూడా
వాళ్లని మనుషులనుకుంటే పొరబాటే!
పరవశించే ప్రకృతిని
పొరుగు దేశాలు
పర్యాటక ప్రగతిగా మార్చుకుంటుంటే !
మణిపూర్‌లో మంటలు సృష్టించి
రాజకీయ లాభాలకు
యోచించే ఈ కుహనా వ్యూహకర్తలు
నిస్సందేహంగా దేశద్రోహులే !

**- చిలుకూరి శ్రీనివాసరావు**

## టిడిపి హయంలో 23 ప్రాజెక్టులు పూర్తి చేస్తే వైసీపీ ఒక్కప్రాజెక్టును నిర్మించలేదు: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : టిడిపి హయంలో 23 ప్రాజెక్టులు పూర్తిచేస్తే నేటి వైసీపీ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టుకుడ నిర్మాణం చేపట్టలేదని, కనీసం అదనంగా 4సంలో ఒక్కఎకరాకు నీర్విలేదని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు తెలిపారు. ఆదివారం అయన విలేకర్లుతో మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి పాలనలో నీళ్లించి సిరులు పండింస్తే నేడు వైసీపీ ప్రభుత్వం రక్తంతో పాలన చేస్తునరన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులని పడకేసినన్నారు. కోస్తాంధ్రలో 2014 నుండి 2019 వరకు టిడిపి ప్రాజెక్టులపై రూ. 21,442 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. వైసీపీ 4ఏళ్ళలో వైసీపీ 4,375కోట్లే ఖర్చు చేసిందన్నారు. వీటిలో రూ.40వేల కోట్ల దోచకుందని, వాటితో అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చన్నారు. ఉత్తరాంధ్రలోని వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణ, పెన్నా నదులతో పాటు మొత్తం 69 నదుల్ని అనుసంధానం చేయడం వల్ల మన రాష్ట్రం భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిస్తే నేడు మనరాష్ట్రంలో ఆఖరి స్థానంలో నిలించిందన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల వల్ల 13లక్షల ఎకరాల ఆయకుట్టుకు 120టిఎంసీల నీరును శ్రీశైలంలో నిల్లచేసి ఆనీటిని రాయలసీయం తరలించడం జరగిందన్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.1600కోట్లు ఖర్చుచేసి 263 టిఎంసీల నీటిని పొలాలకు తరలించి, 40వేల కోట్ల విలువైన పంటుత్పత్తుల సాధించాడం జరిగిందన్నారు. వైసీపీ 4గేళ్లళో రాష్ట్రంలో 198 ప్రాజెక్టులు ప్రీక్లోజర్ చేశారన్నారు. నేడు మళ్ళీ 5ఏళ్ళకు టెండర్లు పిలవమని ఎందుకు చెప్పారో సమాధానం చెప్పాలని రావి డిమాండ్ చేశారు.

## వెనిగండ్ల రాము అధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపుకు విశేషస్పందన



గుడివాడ : నందివాడ మండలంలో టిడిపి నాయకుడు వేనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు విశేషస్పందన లభించింది. ఆదివారం నందివాడ మండలంలోని అన్నమనపూడి పంచాయితి పరిధిలోని గోంగళమూడి గ్రామంలో వెనిగండ్ల రాము అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాపును మాజీ మంత్రులు పిన్నమనేని వెంకటేశ్వరరావు, యెర్నేని సీతాదేవి, అర్బన్‌బ్యాంకు చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ)లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 విభాగాల్లో పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ వైద్య శిబిరాన్నికి విశేషస్పందన రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అడుసుమిల్లి సీతామహాలక్ష్మి, కైలే సుబ్బారావు, రాధాకృష్ణ, నాయకులు అందుగల యేసు పాదం, కూచిపూడి సత్యం, అరికేపూడి రామశాస్త్రులు, పెద్దబాబు, చినబాబు, ధర్మారావు, వెంకటేశ్వరరావు, శ్రీను, ప్రభాకర్‌రెడ్డి, రవి, సురేష్, ప్రసాద్, తదితరులు, పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు అపూర్వ స్వాగతం పలకాలి

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



పర్చూరు, జూలై 30, ప్రజాపాలన : యువగళం పాదయాత్రకు అపూర్వ స్వాగతం పలకాలని, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు, తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. వినుకొండలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర ఏర్పాట్లను, టీడీపీ కీలక నేతలతో కలిసి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన వారిలో, టిడిపి కీలక నేతలు నరసరావుపేట పార్లమెంటు అధ్యక్షులు జీవీ ఆంజనేయు లు, తెలుగుదేశం పార్టీ నేతలు మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, కొమ్మాలపాటి శ్రీధర్, యువనేత దామ చర్ల సత్య తదితరులు కూడా ఉన్నారు.

### పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో త్వరలో...

# రాజకీయ పార్టీ ఆవిర్భావం

**అట్టడుగు వర్గాల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా అధికారంలోకి రాగానే బీసీ ముఖ్యమంత్రి, ఉచిత విద్య, వైద్యం...**

**సంక్షేమ పథకాలకు ఈ రాష్ట్రం కోసం దేశం కోసం పాటుపడిన బహుజన నాయకుల పేర్లు...**

**ప్రజలారా మద్దతు ఇవ్వండి... బీసీ అభ్యర్థిని సీఎం చేద్దాం..**

**పార్స్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం...**

**పూలే అంబేడ్కర్ రాజాధికార సమితి రాష్ట్రస్థాయి సమావేశంలో నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...**



































విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పాటైన పూలే అంబేడ్కర్ రాజాధికార సమితి రాష్ట్రస్థాయి సమావేశం ఆదివారం గవర్నర్ పేటలోని స్నేహ గ్రూప్ ఆఫీసులో జరిగింది. ఈ సమావేశానికి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్, స్నేహ సంస్థల అధిపతి డాక్టర్ కే శివ భాగ్య రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కేశవ రావు, తట్టి అర్జున్ రావు,నమ్మి అప్పారావు లతో పాటు పలువురు పార్స్ ముఖ్య నాయకులు పెద్దఎత్తున హాజరై ప్రభుత్వ పనితీరుపై, వివిధ సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు అందుతున్న విధానంపై కూలంకశ చర్చ చేశారు. ఇప్పటివరకు ఉన్న ప్రభుత్వాలు మనువాద ఆలోచనలతో అట్టడుగు వర్గాల వారిని హింసించండమే కాక ప్రతిపక్షాలలో ఉన్న నాయకులు కూడా దానిని ఖండించకపోవడం దురదృష్టకరమని ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులు పేర్కొన్నారు. మన రాష్ట్రంలో బిజెపి పరిపాలన కొనసాగుతుంది అని రానున్న కాలంలో ఆంధ్ర రాష్ట్రంలో బీసీల పరిపాలన వస్తుంది అని తద్వారా బహుజనులు ఎలాంటి వివక్ష లేకుండా ఉండవచ్చు అని అన్నారు. ఈ రాష్ట్రంలో పాలక ,ప్రతిపక్ష, ప్రతిపక్షానికి వత్తాసు పలుకుతున్న ఇతర పార్టీల అధ్యక్షులు బిజెపి విధానాలను ఖండించకపోగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలకు భారతీయ జనతా పార్టీ విధానాలను ఖండించకపోవడం బాధాకరమని ఈ విధంగా ఆంధ్ర రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ దేశం లోనే కాక రాష్ట్రంలో కూడా నికృష్ట పాలన కొనసాగించడానికి దుష్ట సహకారం అందిస్తుందని విచ్చేసిన బహుజన మేధావులు విమర్శించారు. ఇలాంటి దుష్టశక్తుల చేతులలో నుండి ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడాలి అంటే పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో రానున్న కాలంలో ఏర్పడబోయే కొత్త రాజకీయ పార్టీ ద్వారా బీసీ ముఖ్యమంత్రి ని గెలిపించుకొని తద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండవచ్చు అని అన్నారు. అంతేకాక బీసీ ముఖ్యమంత్రిని గెలిపించుకున్న తరువాత ఈ రాష్ట్రంలో ప్రజలు ఎవరు ఎంతో వారికి అంతే పంథాలో విద్యా ఉద్యోగాలు వ్యాపారాలు మొదలైన వాటిలో వారి వాటా వారికి కేటాయించడం జరుగుతుందని ఈ సందర్భంగా పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ శివ భాగ్య రావు అన్నారు. ఈ రాష్ట్రంలో ఒక కోటి 25 లక్షల కుటుంబాలు ఉన్నాయని ప్రతి కుటుంబానికి ప్రస్తుతం ఉన్న వాలంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అన్ని అందించవచ్చని,వాలంటరీ విధానంలో పని చేస్తున్న వారికి ఇప్పుడున్న జీతభత్యాలతో పోల్చుకుంటే రెండు మూడు రెట్లు అధికంగా జీతం ఇవ్వవచ్చు అని అన్నారు. అదేవిధంగా పథకాలకు సంబంధించి సొంత డబ్బులు ఇస్తున్నట్లు వారి పేర్ల మీద సంక్షేమ పథకాలు అందిస్తున్నారని,పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొత్త రాజకీయ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి సంక్షేమ పథకాలకు ఈ రాష్ట్రం కోసం దేశం కోసం పాటుపడిన బహుజన నాయకుల పేర్లు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే సంక్షేమ పథకాలే కాక ఉత్పత్తి రంగాలను కూడా అభివృద్ధి చేయాలి అని అన్నారు. అంతేకాక ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉచిత విద్య, వైద్యం ,ఒక్కొక్క పార్లమెంటు పరిధిలో ఎంప్లాయ్మెంట్ ఎక్చేంజ్, వ్యవసాయ అభివృద్ధి, చిన్నతరహా మధ్య తరహా పరిశ్రమలు లాంటి వాటిపై పూర్తి దృష్టి పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా ఆలోచన విధానం ఉంటుంది అన్నారు. అంతేకాక ఇప్పటివరకు జరుగుతున్న కొన్ని అవినీతి లాంటి వ్యవస్థలను పూర్తిగా నిర్మూలించాలి అంటే ప్రత్యేక విధివిధానాలు రూపొందిస్తామని రాష్ట్రాన్ని కరప్షన్ ఫ్రీ స్టేట్ గా తయారు చేస్తామని అన్నారు. రాజధాని విషయంలో ఉన్న వాళ్లకు నివృత్తి చేస్తూ ఏర్పడిన తరువాత రాష్ట్రాన్ని మూడు రాష్ట్రాలుగా విభజించడం జరుగుతుంది అని తద్వారా మూడు ప్రాంతాలు అభివృద్ధిలో పోటీ పడతాయి అని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల విషయంలో నిధులు ప్రక్కదారి పట్టకుండా వారి అభివృద్ధికి ఉపయోగిస్తామని, రాష్ట్రంలో ఉన్న 56 కార్పొరేషన్లు మరియు ఎస్టీ కార్పొరేషన్ ఈ కార్పొరేషన్లకు సంబంధించి 100% నిధులు అభివృద్ధికి వాడడం జరుగుతుంది అన్నారు. ఈ రాష్ట్రంలో అప్పుల బాధలో కూరుకు పోతున్న బహుజనులను విముక్తి చేయడానికి ఒక కో-ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడానికి లక్షల మందిని ఒకచోట ప్రోగు చేసి ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయపరమైన అవసరాల నిమిత్తం ఫ్రీ లీగల్ సర్వీసులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పడబోయే కొత్త రాజకీయ పార్టీ బహుజన ప్రభుత్వం ముఖ్యమంత్రి వచ్చిన నాటినుండి ఐదు సంవత్సరాల లోపు గుడిసెల లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, రాజకీయం అంటే సేవ చేయడం మాత్రమే అని వ్యాపారం గా చూడరాదు అని నీ సందర్భంగా నేషనల్ కన్వీనర్ విచ్చేసిన ప్రతి ఒక్కరికి తెలియజేశారు. పార్స్ సభ్యులకు డ్రెస్ కోడ్ విధానం ఉ ంటుందని దానిపై అభిప్రాయాలు సేకరించడం జరిగింది. చివరగా ఆంధ్ర రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేయడాని కంటే ముందు రాజధానిలో సొంత ఆఫీసు ఏర్పాటు చేయడం జరుగుతుంది అనిఅన్నారు. అనంతరం మాస్టర్ కి టీవీ కి సంబంధించి పదివేల రూపాయల షేర్స్ ను అగ్నికుల క్షత్రియ నాయకులు నాగిడి సాంబశివరావు చైర్మన్ కటికల శివ భాగ్యరావు చేతుల మీదగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్స్ నమ్మి అప్పారావు, డాక్టర్ పరమశివన్, మనోరంజన్,ప్రసాద్ రావు, ఏ బలరాం, పిచ్చయ్య,భోగరాజు,డాక్టర్ నాగేశ్వర రావు,డాక్టర్ కటికల రవి కుమార్,జి మనోరంజన్ గుంటూరు నుండి పార్స్ నాయకులు బాలు, డాక్టర్ విజయకుమార్, ఏ పున్నారావు, డాక్టర్ కాగిత వరప్రసాద్, పి చంద్రయ్య, హైకోర్టు న్యాయవాది మహేశ్వరి, మాస్టర్ కీ, స్నేహ ఏపి మీడియా ఇన్చార్జి జి శ్రీనివాసరావు తో పాటు వివిధ ప్రాంతాల నుంచి పార్స్ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# దమ్ముంటే లోకేష్ చాలెంజ్‌కి రండి..



పల్నాడు జిల్లా బ్యూరో. నరసరావుపేట జూలై 30( ప్రజాపాలన ప్రతినిధి): నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో అవినీతి సామ్రాజ్యాలుగా ఏర్పడిన పల్నాడు జిల్లా లోని ఐదు నియోజకవర్గాల్లో లోకేష్ బాబు యువ గళం పాదయాత్ర జరగబోతుందని, ఆయా నియోజకవర్గాల్లో జరిగిన అవినీతి అక్రమాలపై లోకేష్ బాబు చాలెంజ్ చేయబోతున్నారని దమ్ముంటే వైసిపి అక్రమార్కులు చాలెంజ్ కి రావాలని మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు సవాల్ చేశారు. ప్రకాశం జిల్లా నుండి ఆగస్టు 1న పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం ముప్పరాజు వారి పాలెం వద్ద ప్రారంభమయ్యే యువ గళం పాదయాత్ర ఏర్పాట్లను ఆయనతో పాటు మాజీ మంత్రులు నక్క ఆనంద్ బాబు, ఆలపాటి రాజా, పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పై అక్రమ కేసులు పెట్టించిన వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బుద్ధి చెప్పటం ఖాయమని హెచ్చరించారు. టిడిపి నేతలు ఎవరిపైన కేసులు పెట్టినా మేము బెయిల్ కు వెళ్లే పరిస్థితి లేదని, పల్నాడు జిల్లాలో ఏడు నియోజకవర్గాల టిడిపి నేతలపై కూడా దమ్ముంటే కేసులు పెట్టండని ఆయన సవాల్ విసిరారు. జీవి ఆంజనేయులు నాయకత్వంలో పల్నాడు జిల్లాలో జరిగే యువగలం లోకేష్ బాబు పాదయాత్ర ఒక చరిత్ర సృష్టించబోతుందని తెలిపారు. డిపార్ట్మెంట్ల వారిగా ఇప్పటివరకు జరిగిన అవినీతి అక్రమాలను దోపిడీలపై లోకేష్ బాబు చాలెంజ్ చేయడం జరుగుతుందన్నారు. యువగలం పాదయాత్రకు ప్రజలు తండోప తండాలుగా తరలి వస్తున్నారని, అనేక సమస్యలను ఆయన దృష్టికి తెస్తున్నారని, వైసిపికి ఓటు వేస్తే మా ఆస్తులు లాగేసుకున్నారని ఎంతోమంది బాధితులు లోకేష్ వద్దకు వచ్చి విన్నవించుకుంటున్నారని ఆయా సమస్యలన్నీ అర్థం చేసుకొని పరిష్కార మార్గానికి హామీ ఇస్తూ యువ గళం పాదయాత్ర ఒక ప్రభంజనంలా సాగుతుందన్నారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ యువ గళం పాదయాత్రతో వైసిపి నేతల వెన్నులో వణుకు పడుతుందని అన్నారు. యువ గళం పాదయాత్రను అడ్డుకునేందుకు వైసిపి నేతలు చిత్తూరు జిల్లాలో అనేక అడ్డంకులను సృష్టించిన రెట్టింపు ఉత్సాహంతో లోకేష్ బాబు ప్రజల పట్ల అంకితభావం చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారానికై ఇవ్వగలం పాదయాత్ర సాగుతుందన్నారు. 12 కేసుల్లో 16 నెలలు జైలు చేసిన జైలు పక్షి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు ప్రజాగలంతో జరుగుతున్న పాదయాత్రకు వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించారన్నారు. జగన్ రెడ్డి నాలుగున్నర ఎల్లపులనలో రాష్ట్రాన్ని గంజాయి హబ్ గా మార్చారని, యువతకు జరిగిన అన్యాయాన్ని ఎండగడుతూ వస్తున్న లోకేష్ బాబు పాత యాత్రకు యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. యువగలం-ప్రజాగళంగా మారి యువతరానికి ఆదర్శంగా నిలుస్తూ పాదయాత్రలో రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తు కనిపించే విధంగా జరుగుతుందన్నారు. ఆలపాటి రాజా మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనను ప్రజలకు తెలియపరుస్తూ లోకేష్ బాబు యువ గళం పాదయాత్ర జరుగుతుందని అన్నారు. 13 జిల్లాల నుండి 24 జిల్లాలుగా ఏర్పడ్డ రాష్ట్రానికి రాజధాని లేకుండా మూలాలను నాశనం చేసిన జగన్ రెడ్డి పాలనను అంతముదించే శక్తిగా యువ గళం యాత్రను ప్రజలు హర్షిస్తున్నారన్నారు. నూట 172 రోజులుగా జరుగుతున్న పాదయాత్రలో లోకేష్ బాబు రైతులు, రైతు కూలీలు, కార్మికులు, పేదల సమస్యలను తెలుసుకుంటూ టిడిపి అధికారంలోకి వస్తే ఏ విధంగా పరిష్కారం చేస్తాము ప్రజలకు అర్థమయ్యే విధంగా హామీ ఇస్తూ ప్రజల్లో నమ్మకాన్ని, ఉత్సాహాన్ని నింపుతూ పాదయాత్ర ముందుకు సాగుతుందన్నారు. పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవి ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్ రెడ్డి ప్రజలకు అమలు కాని హామీలు ఎన్నో ఇచ్చి రాష్ట్ర ప్రజల గొంతు కోశాడని పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వైసిపి గుర్తించిన 32 స్థానాల్లో రెండు స్థానాలు కూడా వైసిపి గెలిచే పరిస్థితి లేదని ప్రశాంత్ కిషోర్ ఇచ్చిన నివేదికతో వైసిపి నేతల గుండెల్లో వణుకు పుడుతుంది అన్నారు.

టిడిపి పాలనలో ఎస్సీ ,ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు ప్రవేశపెట్టిన 83 పథకాలను వైసిపి ప్రభుత్వం తుంగలో తొక్కి తీరని అన్యాయం చేసింది అన్నారు. యువ గళం పాదయాత్రలో ప్రజల నుండి వస్తున్న సమస్యలకు లోకేష్ బాబు ఇస్తున్న హామీలను రానున్న టిడిపి పాలనలో తప్పక అమలు కావడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో యువ గళం ప్రజాగళంగా మారిందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ,మాజీ శాసనసభ్యులు కొమ్మల పాటి శ్రీధర్ గారు,ఆలపాటి రాజంద్రప్రసాద్,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు,ఉగ్ర నరసింహా రెడ్డీ,పలువురి నుజెండల మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులకు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో సోమవారం శాంతియుత నిరసన ర్యాలీ



పల్నాడు జిల్లా .నరసరావుపేట .జూలై 30 (ప్రజా పాలన ప్రతినిధి): మణిపూర్ రాష్ట్రం నందు క్రైస్తవుల మీద క్రైస్తవుల మహిళల మీద మరియు క్రైస్తవ దేవాలయాలను ధ్వంసం చేయటం క్రైస్తవ మహిళలను అర్ధనగ్నంగా ఊరేగించి వారిపై మానభంగం చేయటం మరియు క్రైస్తవ కుటుంబాలపై దాడులు చేయటం చాలా అనాగరికమైనటువంటి చర్య మణిపూర్ రాష్ట్రం నందు దేవాతిదేవుడు క్రైస్తవులకు నిండుగా ధైర్యాన్ని ఇవ్వాలని మరియు క్రైస్తవ కుటుంబాలకు ప్రభుత్వం వారు రక్షణ కల్పించాలని కోరుతూ నరసరావుపేట పట్టణమునందు ది 31 నా సోమవారం ఉదయం 10 గంటలకు నరసరావుపేట యూనిటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలోని క్రైస్తవులపై జరిగినటువంటి దాడులను ఖండిస్తూ క్రైస్తవ కుటుంబాలకు శాంతి సమాధానం కలిగేలా కోరుతూ పెద్ద ర్యాలీ శాంతియుతంగా జరుపుటకు పట్టణంలోని పాస్టర్సు క్రైస్తవ సోదరీ సోదరీమణులు అందరూ నిర్ణయించినారు కావున ఈ ర్యాలీ నందు ప్రతి క్రైస్తవుడు మరియు మణిపూర్ సంఘటనను ఖండించేటువంటి ప్రతి పౌరుడు పాల్గొని యొక్క శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ పంగులూరి విజయకుమార్ బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ నరసరావుపేట.

## నూజివీడు టిడిపిలో భగ్గుమన్న వర్గ విభేదాలు



నూజివీడు, జూలై 30, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని 14వ వార్డు బాపునగర్ లో వార్డు పార్టీ కమిటీని రద్దు చేయడాన్ని టిడిపి వార్డు ప్రెసిడెంట్ బొడ్డు రాజు ఆ పార్టీ నేతలను నిలదీశారు. బాపు నగర్ లో భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి ప్రచారాన్ని కొనసాగించిన అనంతరం ఆదివారం వార్డులో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డు టిడిపి అధ్యక్షుడు బొడ్డు రాజు మాట్లాడుతూ తనకు, తన కమిటీ సభ్యులకు సమాచారం లేకుండా కమిటీని ఎలా రద్దు చేస్తారని పార్టీ నేతలను నిలదీశారు. టిడిపి పార్టీలో సీనియర్ నేత కాపా శ్రీనివాసరావు, యువనేత పర్వతనేని గంగాధర్ లతో కలసి ప్రయాణిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. వాళ్లు కూడా తెలుగుదేశం పార్టీ నేతలేనని, తామంతా టిడిపి పార్టీ జెండా భుజానమోసి, పార్టీ అధినేత చంద్రబాబుకు జేజేలు కొడుతున్నామని వివరించారు. సమాచారం లేకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. వార్డు ప్రజలు సైతం ఈ వార్డులో టిడిపి అధ్యక్షునిగా బొడ్డు రాజు ఉండి తీరాలని, తమ సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించే దిశగా పోరాడుతున్నట్లుగా వారు వివరించారు. ఏది ఏమైనప్పటికీ టిడిపిలో ఒక్కసారిగా వర్గ విభేదాలు రోడ్డుకిక్కడంతో పార్టీ భవిష్యత్తు ఏమిటోనని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## మహిళా సంక్షేమంలో జగన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్



నూజివీడు, జూలై30, ప్రజాపాలన ప్రతినిధి: మహిళా సంక్షేమంలో జగన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందని నూజివీడు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు యనమదల ఉషారాణి, ఏలూరు పార్లమెంట్ అంగన్వాడి డ్వాక్రా కమిటీ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొమ్మని విజయ అన్నారు. నూజివీడు పట్టణంలోని 14వ వార్డు బాపునగర్లో భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలలో కనీసం సగం కూడా నెరవేర్చకుండా మహిళా సంక్షేమంలో జగన్ ఫెయిల్ అయ్యారన్నారు. మద్యపాన నిషేధం అమలు చేస్తామన్న జగన్ రెడ్డి వైన్ షాపులను రెట్టింపు చేసి మద్యం అమ్మకాలు కొనసాగించాడని, పెన్షన్ 3000 చేస్తానన్న జగన్ రెడ్డి నేటికీ ఆ మాట నిలబెట్టుకోలేదన్నారు. చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి అమ్మఒడి కింద 15 వేల రూపాయలు మహిళల ఖాతాలో జమ చేస్తానన్న ఆయన ప్రతి సంవత్సరం లబ్ధిదారుల సంఖ్య తమ జమ చేస్తున్న మొత్తాన్ని తగ్గిస్తూ వెళ్తున్నాడన్నారు. ఇక వర్గాన్ని బట్టి లక్ష రూపాయల వరకు పెళ్లి కానుక ఇస్తానని ఆడపడుచులకు అసలు పెళ్ళి కానుకే లేకుండా పథకాన్ని నిలిపివేశారన్నారు. అంగన్వాడి కార్యకర్తలకు పక్క రాష్ట్రం తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు అదనంగా ఇచ్చి జీతం ఇస్తానని నేడు అంగన్వాడి కార్యకర్తలకు లాటి దెబ్బలు కానుకగా ఇచ్చాడన్నారు. కానీ తమ నాయకుడు అలా కాదని తెలుగుదేశం పార్టీ మహిళల ఆశీస్సులతో తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని మరోమారు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడం, బీసీలకు రక్షణ చట్టం తేవడం పేదలని సంపన్నులు చేసేలా కార్యక్రమాలను రూపొందిస్తారు అన్నారు. ఆడబిడ్డ నిది కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి 1500 నెలకి అందించడం, దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు యువగళం యువతకు ప్రధానంగా మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి నిరుద్యోగులకు యువగళం నిధి నుండి నెలకు 3000 నిరుద్యోగ భృతి అందిస్తామని ఇంటింటికి మంచినీటి పథకం కింద రక్షిత కుళాయి ఉచితంగా అందిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో మహిళలు చంద్రబాబుకు బ్రహ్మరథం పడుతున్నారని ప్రతి ఒక్కరూ ఆడపడుచులుగా ఆయనకు అండగా నిలబడాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి బొట్టుపెట్టి మహాశక్తి పథకాల వివరాలను తెలుగు మహిళలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళా నాయకురాలు గొల్లు దుర్గాదేవి, జయలక్ష్మి, సయ్యద్ నజీమా, వార్డ్ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ శివ లక్ష్మి, జయలక్ష్మి, ఉషారాణి, దొల నాగమణి, కొమ్ము తులసి, టిడిపి పట్టణ కార్యదర్శి పి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో జరుగుతున్న బిజెపి ప్రేరేపిత అల్లర్లకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 30 ((ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు డీసీసీ ప్రెసిడెంట్ అలెగ్జాండర్ సుధాకర్ అధ్వర్యంలో మణిపూర్ లో జరుగుచున్న బీజేపీ ప్రేరేపిత అల్లర్లకు నిరసన గా నిరసన కార్యక్రమము జరిగినది, ఈ కార్యక్రమములో అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా అల్లర్లు జరుగు చున్నాయి , మేయిది జాతికి కుకీల జాతుల మధ్య రిజర్వేషన్ విషయములో జరిగిన గొడవలను పురస్కరించుకొని మైదిల జాతికి అక్రమంగా మద్దత్తు ఇస్తూ కుకిలపై దాడులకు మోడీ నాయకత్వ ములోనీ బీజేపీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దుర్వుద్దేసము తో ఆదివాసీ కుకిలు కి సంబందించిన క్రైస్తవ చర్చి లును వందల సంఖ్యలో కూలగొట్టి వారిని అడవులు నుండి పారిపోయెలాగున చేసి మణిపూర్ అడవుల నుండి పార ద్రోలాలని తద్వారా కార్పొరేటు సంస్థలకు అడవులను అప్ప చెప్పి సహజ వనరులను దోచుకునే దాని కొరకు జాతుల మధ్య వైరాన్ని సృష్టించి పబ్బం గడుపుకునే బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపే పని చెయ్యకపోతే దేశమంతా మణిపూర్ లాగ అవుతుందని , ఏ గొడవలు లేకుండా దేశం ప్రశాంతంగా వుండాలంటే కాంగ్రెస్ మాత్రమే చేయగలదని ప్రజలంతా గమ నించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ ఎం భాష, సీదా కృష్ణ, రవికిషోర్,దాసరి రాజు,రమేష్,పూర్ణ ,జయపాల్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో హోంమంత్రి తానేటి వనిత పర్యటన



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో కొవ్వూరు మండలం మద్దూరు జడ్పి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని రాష్ట్ర హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పరిశీలించారు. ఆదివారం పునరావాస కేంద్రంలోని ముంపు గ్రామాల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలో ప్రజలను ఏర్పాట్లు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహారం అందిస్తున్నారని, ఏర్పాట్లు బాగున్నాయని అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మద్దూరులంకలో గోదావరి ఉధృతి, ఏటిగట్లను తానేటి వనిత పరిశీలించారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. పునరావాస కేంద్రంలో ఏర్పాట్లు సంతృప్తినిచ్చాయని తెలిపారు. ముందు జాగ్రత్త చర్యగా పల్లిపాలెం నుంచి దాదాపు 40 కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించామన్నారు. 400 మంది కుటుంబాలకు సరిపడా నిత్యావసరాలను ఇప్పటికే అందుబాటులోకి ఉంచామని తెలిపారు. 6 వేల కేజీల బియ్యం, 400 కేజీల కందిపప్పు, 400 లీటర్ల పామాయిల్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు అత్యవసర కేంద్రాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయు విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని సూచించారు. అధికారులు వరద ముంపు తగ్గి పరిస్థితులు సాధారణ స్థాయికి వస్తున్నాయని వివరించారు. అయినప్పటికీ పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చేంత వరకూ ప్రజలు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని, అధికారులు అప్రమత్తతతో ఉండాలని ఆమె సూచించారు. కొవ్వూరు ఆర్డీవో మల్లిబాబు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను మహా శక్తిగా తయారు చేస్తాం

### రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా గండేపల్లి జులై 30: మహిళలను మహాశక్తిగా తయారుచేసి అన్ని రంగాల్లో మహిళలను ముందుకు తీసుకువెళ్లాలని ఉన్నత ఆశయంతో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మినీ మేనిఫెస్టో తీసుకొచ్చారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం రామయ్య పాలెం గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు మినీ మేనిఫెస్టోలో పొందుపరిచిన మహాశక్తి పథకాలను వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. గండేపల్లి సింగరంపాలెం ప్రధాన రహదారి పెద్ద పెద్ద గుంతలతో ఆకు మడులను తలపించడంతో మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో రోడ్లపై ఆకు నూర్చి రోడ్లు వేయాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ మహాశక్తి కార్యక్రమం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో మహిళా సోదరీమణులు రథయాత్ర చేసుకుంటూ మహిళలకు ఆడబిడ్డ నిధి నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతామందికి సంవత్సరానికి 15000 రూపాయలు, కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళా మూర్తులు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి మహత్తర పథకాలను మహాశక్తి పథకంలో రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, గొల్లవిల్లి అన్నవరం, గొల్లవిల్లి మరిడిరాజు, పాలపిల్లి ఆది విష్ణు,కాత సత్తిబాబు,గొల్లవిల్లి శ్రీదేవి,మైలవరపు శ్రీను, బద్ది వెంకటరమణ,కాపుశెట్టి రాజు,గొల్లవిల్లి శ్రీను అడబాల భాస్కరరావు, దాపర్తి సీతారామయ్య, కుంచె రామకృష్ణ వెలమాటి కాశి,,కోట సత్యవతి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, పోలినాటిధర్మానందకుమారి, శ్రీదేవి ఏలాటి అమ్మాజీ, గెద్దాడ సత్యవేణి, రాపాక లక్ష్మి, చెక్క మరియా, తిప్పన సత్యవతి, పాలచర్ల సత్యనారాయణ, బోండా శ్రీనుబాబు, గోరిజాల వెంకన్న దొర, చాగంటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, చంద్రాల మల్లేశ్వరరావు, వెంపాటి సతీష్, అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 30 ((ప్రజాపాలన ప్రతినిధి.): అద్దంకి నియోజకవర్గంలో కొనసాగుతున్న యువ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు యువగళం పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు.నారా లోకేష్ బాబు అడుగులో అడుగు వేస్తూ నరసరావుపేట రాజకీయ పరిస్థితులను లోకేష్ కు వివరించారు.నరసరావుపేటలో వైసీపీ గుండా రాజకీయాలు గురించి తెలిపారు.ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ నరసరావుపేట వైసీపీ రౌడీ రాజకీయాలకు మీరు సరైన విధంగా జవాబు చెబుతున్నారని సర్వేలలో,పార్టీ కార్యకర్తల్లో నరసరావుపేటకు మీ అభ్యర్థిత్వమే బలమైనదని సూచిస్తున్నాయన్నారు.

## చలనం లేని రోడ్లు భవనాలు శాఖ

**జె.కొత్తూరు రాజపూడి మధ్యలో రోడ్డుకు అడ్డంగా మర్రి చెట్టు**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట నుంచి గోకవరం వెళ్లే దారిలో జె. కొత్తూరు రాజపూడి మధ్యలో రోడ్డుకు అడ్డంగా మర్రిచెట్టు పడి మూడు రోజులు కావస్తున్న ఆఫీస్ కె పరిమితమైన రోడ్లు భవనాల శాఖ అధికారుల తీరుపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో రోడ్ పై ఉన్న చెట్టు కనిపించకపోవడంతో పలువురు వాహన దారులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాద సంఘటన వాహనదారుల ఇబ్బందులను చూసిన జె.కొత్తూరు కనకదుర్గమ్మ ఆలయ పంతులుగారు గుడి దగ్గర ఉన్న మైనింగ్ చెక్ పోస్ట్ వారి నుంచి ఒక స్టాప్ బోర్డ్ తీసుకుని రాత్రి 8 గంటల సమయంలో ఆటోలో తీసుకువెళ్లి పడిపోయిన చెట్టు వద్ద ఏర్పాటు చేశారు. పంతులుగారు మానవతా హృదయానికి పలువురు వాహనదారులు అభినందనలు తెలుపుతున్నారు. చెట్టు పడిపోయి మూడు రోజులు కావస్తున్నా కనీసం చలనం లేకుండా ఉన్న రోడ్లు భవనాల శాఖ అధికారుల తీరును ఏమనాలో మరీ!

## 'యువగళం' పాదయాత్రకు తరలిన నాయకులు





పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 30 (ప్రజాపాలన ప్రతినిధి.):టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర ఉమ్మడి ప్రకాశం జిల్లాలోకి ప్రవేశించిన సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ నుంచి డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అద్దంకి నియోజకవర్గానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.కొద్దిసేపు లోకేశ్ వెంట నడిచారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు లోకేశ్ చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు.టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్,మైనార్టీ నాయకులు మీరవాలి,మహిళ నాయకులు దాసరి ఉదయ్ శ్రీ,కనుమూరి లక్ష్మీ పాదయాత్రలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూలై 30: అర్హత కలిగిన ప్రతి



ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. ఆదివారం ఉదయం భీమిలి నియోజక వర్గంలో కొమ్మాది 6వ వార్డు వసంత విహర్ అపార్ట్మెంట్ మరియు 4వ వార్డు రిక్షా కాలనీ లో గల ఇంటింటికి ఓటరు సర్వే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.ఎల్.ఓ డోరు టు డోరు సర్వే పై స్థానికంగా అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న ఓటర్లను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా పాత వారి వివరాలు, కొత్తగా చేరిన వారి నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటు అనేది భారత రాజ్యంగం మనకు కల్పించిన హక్కు అని, 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ భాద్యతగా తమ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు కార్డులో మార్పులు చేర్పులు చేయుట, కొత్త ఓటర్లను నమోదు చేయుట తదితర విషయాలపై బూత్ లెవెల్ అధికారులను అడిగి తెలుసుకొని ఆ పోలింగ్ బూత్ పరిదిలో ఉన్న కాలేజీ లో ఓటు హక్కు లేని వారు తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఒకే వ్యక్తి కి రెండు డోరు నెంబర్లలలో పేరు నమోదు కాకుండా చూసూకోవాలని, కుటుంబంలో వ్యక్తులు వేరు వేరు పోలింగ్ బూత్ లో నమోదు అయి ఉంటే కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ బూత్ లో నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చినగదిలి మండలం తహసిల్దార్ రమనయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,సూపర్ వైజర్ యోగిత కళ్యాణి, బూత్ లెవెల్ అధికారులతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వరూప మహాసభతో మాదిగల అంతిమపోరాటానికి సిద్ధం

**నరసరావుపేట నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ చిరు గురి నాగరాజు మాదిగ**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 30. (ప్రజాపాలన ప్రతినిధి.): విశ్వరూప మహాసభతో మాదిగల అంతిమ పోరాటానికి సిద్ధమని నరసరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నాగరాజు మాదిగ అన్నారు.పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం కేంద్రంలో ములకలూరు గ్రామంలో మాదిగ విద్యార్థులతో సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాదిగ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి, షెడ్యూల్ కులాల వర్గీకరణకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.బిజెపి పార్టీ గతంలో మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు గడుస్తున్నప్పటికీ వర్గీకరణ అంశాన్ని పరిష్కరించడంలో మాదిగలను నమ్మించి మోసం చేసిన పార్టీగా బిజెపి నిలుస్తుంది అన్నారు.రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ ప్రజలను వర్గీకరణ విషయంలో మోసం చేసిన పార్టీలతో రాజకీయంగా తాడోపేడు తెల్చుకొనేందుకు మాదిగల విశ్వరూప మహాసభతో మాదిగల అంతిమ యుద్ధానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా 20 లక్షల మంది ప్రజలతో హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.చలో హైదరాబాద్ కార్యక్రమానికి పల్నాడు జిల్లా నరసరావుపేట ,నియోజకవర్గంలోని మాదిగ, మాదిగ కులాలు ప్రజలు వేలాదిగా తరలిరావాలని చిరుగురి నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి పిలుపునిచ్చారు.ఈ రాష్ట్రంలో 8 శాతం పైగా ఉన్న మాదిగల ప్రజలను అన్ని రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకు గానే పరిగణిస్తున్నాయన్నారు.వర్గీకరణకు సహకరించని పార్టీల జెండాలు మాదిగలు మోయవద్దని అలాగే 2024 ఎన్నికల్లో ఆయా పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనకు ఆగస్టు మూడో వారంలో 20 లక్షల మంది ప్రజలతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ ఎఫ్ నాయకులు నూనెనవీన్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్, గ్రామ అధ్యక్షులు,నూనె ఏసుబాబు మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ గ్రామ ఉపాధ్యక్షులు, విజయ్ మాదిగ, వెంకటేశ్వరరావు మాదిగ విద్యార్థి నాయకుడు, పిచ్చయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు, నాగార్జున మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షులు, విజయరాజు మాదిగ, నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ ప్రజల కన్నీటి గాధలు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గము కొవ్వూరు మండలంలోని ఐ పంగిడి గ్రామంలో జగనన్న కాలనీని సందర్శించారు. కొవ్వూరు జనసేన పార్టీ ఇంచార్జ్,మాజీ యం ఎల్.ఏ టీవీ రామారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు అనే నినాదంతో జగనన్న కాలనీ సందర్శించారు .జగనన్న కాలనీల పేరు చెప్పి నాయకులు కాలనీల భూ సేకరణ విషయంలో భూమీ విక్రయించిన రైతులు వద్ద నుంచి భారీగా పర్సంటేజ్ ప్రభుత్వ ధనాన్ని దోచుకున్నారని టివి రామారావు మండిపడ్డారు,జగనన్న కాలనీ పేరు చెప్పి ప్రజలకు ఇచ్చిన స్థలాలు అన్నీ కూడా ఒకప్పుడు చెరువు గుంటలని ఆయన అన్నారుకాలనీ ఇచ్చే ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా అక్కడ ఇల్లు నిర్మించేందుకు ప్రజలు వెనకడిగేస్తున్నారని అన్నారు స్థలాలు ఇచ్చిన అక్కడ ఇల్లు నిర్మించేందుకు తగిన సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో లేకపోవడం చాలా బాధాకరమని ఆయన తెలియజేశారు జగనన్న కాలనీలో కరెంటు సప్లై విషయంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యాన్ని చూస్తుంటే ప్రభుత్వ పనితీరు ఏ విధంగా పనిచేస్తుందో అని ప్రజలకు అర్థమవుతుందని ఆయన అన్నారు విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వల్ల ఇటీవలే ఐపంగిడి గ్రామంలో ఉన్న జగనన్న కాలనీ లో రెండు కుటుంబాలకు చెందిన ఇద్దరు కాలనీవాసులు ప్రమాదానికి గురయ్యారని తెలియజేశారుకొవ్వూరు 3 నందమూరి దగ్గరలో ఉన్న జగనన్న కాలనీలో టీ.వి.రామారావు వినూత్న కార్యక్రమం చేశారు. జగనన్న కాలనీలో వలవేస్తూ చేపలు పట్టి నిరసన తెలియజేశారు, అలాగే జగనన్న కాలనీలో నిర్మిస్తున్నటువంటి ఇంటి చుట్టుప్రక్కల వరద నీరు భారీగా చేరుకుని గుర్రపు డెక్క ఏర్పడడంతో గుర్రపు డెక్కను ఆయన పట్టుకుని జగనన్న పంట గుర్రపు డెక్క అని ఆయన నినాదాలు పలికారు ,ఇకపై జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు,వీర మహిళలు, అంతా కలిసి ఇకపై తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇకపై వైసిపి ప్రభుత్వం చేసే ప్రతి తప్పుడు పరిపాలనను, ప్రజల పేరు చెప్పి దోచుకునే నాయకులను ఊరుకునేది లేదని డొప్పు కొట్టి మరి నిలదీస్తామని వైఎస్ఆర్ ప్రభుత్వం నాయకులను అధికారులను టీవీ రామారావు హెచ్చరించారు.

## మహిళల అక్రమ రవాణా పై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలి

**జై భీమ్ భారత పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్**



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి .జూలై 30( ప్రజా పాలన ప్రతినిధి): పెరుగుతున్న మహిళల అక్రమ రవాణా పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు పాదం మోపాలని లిజై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ)పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి డిమాండ్ చేశారు. అంతర్జాతీయ లిమానవ అక్రమ రవాణాలి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా లిఆదివారంలి పల్నాడు జిల్లా సత్తెనపల్లి లిజై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ)లి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బెంగాల్ తర్వాత ఆంధ్రాలో మానవ అక్రమ రవాణా జరుగుతున్నదని ఆరోపణలు ఎక్కువగా వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా యువతకు స్థానికంగా విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్న గిల్లుతుండడంతో ఆర్థిక అవసరాలు దృష్ట్యా వలసలు పెరుగుతుండటంతో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఓ మహిళకు చెప్పులు తొడిగారన్నారు. ఒకరికి చెప్పులు తొడిగినంత మాత్రాన వారి యొక్క సామాజిక స్థితిగతుల్లో మార్పు రాదని ఆర్థిక భరోసా కల్పించినప్పుడే మార్పు వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లిబటన్లులి నొక్కుతూ నగదు నేరుగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని ఊదర గోడుతున్నారేగాని మహిళలు, యువతకు ఉద్యోగ, ఉపాధి ఆర్థిక భరోసా ఎక్కడా కల్పిస్తున్నారని ప్రశించారు. అందువలనే అటు దేశం, ఇటు రాష్ట్రంలో ప్రజల పేదరికాన్ని ఆసరాగా చేసుకొని కొంత మంది బాలికలు, మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని మాయమాటలు చెప్పి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని చెప్పారు. మహిళకు రక్షణగా ఐపీసీ లో చాలా రకాల చట్టాలతో పాటు పిఐటీఏ పీటా చట్టాలు ఉన్నాయని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కూడా మహిళ భద్రత, మానవ అక్రమ రవాణా విషయంలో అప్రమత్తంగా ఉంటూ వాటి నిరోధానికి మన వంతుగా పాటుపడదామని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు జడ కమల కుమార్, మాలపాటి దేవరాజ్, మహంకాళి వెంకట్రావ్, రాజా, మహేష్, దాసరి వెంకటేశ్వర్లు ,శ్రీనివాసరావు, శివ నాగేశ్వరరావు, డేవిడ్, శ్యామ్ బాబు, ప్రభాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత సంఘీభావ నిరసన కార్యక్రమం



పల్నాడు జిల్లా. నకరికల్లు. జూలై 30 (ప్రజాపాలన ప్రతినిధి): మణిపూర్ లో గిరిజన క్రైస్తవుల పై గత 3 నెలలుగా జరుగుతున్న అతి దారుణమైన చర్యలను ఖండిస్తూ క్రైస్తవ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో గుండ్లపల్లి గ్రామము లో శాంతి నిరసన కార్యక్రమం ఆదివారము చేపట్టారు.గిరిజనులపై దాడులను ఖండించాలని, బీజేపీ ఆర్ఎస్ఎస్ వాద దాడులను ఖండించాలని, గిరిజన మహిళల పై అరాచకాలు అరికట్టాలని నినాదాలు చేశారు. 3 నెలలుగా దారుణాలు జరుగుతున్నా పట్టించుకోని మోడీ , అమిత్ షా వైఖరి తప్పుబట్టారు. తక్షణమే మారణ హెూమాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లోస్థానిక లూథరన్ పాస్టర్ గారు రెవ.వి.ప్రవీణ్ కుమార్ గారు,పాస్టర్ దావీదు గారు, బుదియ్య గారు, మాల మహానాడు మీడియా ఇంచార్జీ గోదా బాల జంగా బ్రహ్మయ్య జూలూరి రమేష్, జెల్ది మార్తయ్య, కోపురి పూర్ణయ్య, కాసిమల్ల వెంకట్రామయ్య,అరుణ్,ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆగస్టు 1న యువగలం పాదయాత్రకు భారీ ఏర్పాట్లు

**పనులను పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు టిడిపి నాయకులు**





పల్నాడు జిల్లా.. వినుకొండ . జూలై 28 (ప్రజాపాలన ప్రతినిధి): ఆగస్టు 1వ తేదీ వినుకొండ నియోజకవర్గంలోని నారా లోకేష్ యువగలం పాదయాత్ర సందర్భంగా నూజెండ్ల మండలం ముప్పరాజువారిపాలెం వద్ద ఘన స్వాగతం పలికేందుకు టిడిపి శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాదయాత్ర ఏర్పాట్లు పరిశీలించిన ఉమ్మడి గుంటూరు జిల్లా టిడిపి నాయకులు మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు,నక్కా ఆనంద్ బాబు, ఆలపాటి రాజే%శీ%ద్రప్రసాద్ మరియు పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,మాజీ ఎమ్మెల్యే లు కొమ్మాలపాటి శ్రీదర్, ఉగ్ర నర్సింహారెడ్డి,తదితర టిడిపి నాయకులు.

## ఆధునిక వైద్య సేవలను అందరికీ అందుబాటులోకి తేవాలి

**అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అప్డేట్-4 సీఎంఈ ప్రారంభోత్సవంలో డాక్టర్ దుట్టా రామచంద్రరావు**

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: ఆధునిక వైద్య సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ దుట్టా



రామచంద్రరావు అన్నారు. అప్డేట్-4 పేరుతో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఎంజీరోడ్డులోని హెూటల్ ఫార్ఛ్యూన్ మురళీ పార్క్ లో ఆదివారం సీఎంఈ జరిగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించబడిన అను న్యూరో అండ్ కార్డియాక్ సైన్సెస్ వైద్య సదస్సు ప్రారంభోత్సవంలో డాక్టర్ దుట్టా రామచంద్రరావు ప్రసంగించారు.నూతన చికిత్సా విధానాలపై సమగ్రంగా చర్చించి, వినియోగంలోకి తీసుకొచ్చేలా సీఎంఈ నిర్వహించడం అభినందనీయం' అని డాక్టర్ దుట్టా రామచంద్రరావు అన్నారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత, అప్డేట్-4 సీఎంఈ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రమేష్ గాజుల మాట్లాడుతూ న్యూరో సైన్సెస్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, ఎండోక్రైన్ సర్జరీలు, బ్రెస్ట్ సర్జరీలు, మిడ్, హై లెవెల్ క్రిటికల్ సర్జరీల గురించి సదస్సులో చర్చిస్తున్నట్లు తెలిపారు.అప్డేట్-4 సీఎంఈ ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ అండ్ ట్రామా సర్జన్ డాక్టర్ కె. దుర్గానాగరాజు, న్యూరో సర్జన్ డాక్టర్ తీగల రమేష్ వ్యవహరించగా, డాక్టర్ జి. శ్రీదేవి, డాక్టర్ కె.వి. రవికుమార్, డాక్టర్ నరాలశెట్టి అనిల్ కుమార్, డాక్టర్ సౌమ్య మేదరమెట్ల, డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, డాక్టర్ పి. విశ్వేశ్వరరావు, డాక్టర్ సీఎస్ఆర్ సాయికృష్ణ, డాక్టర్ సయ్యద్ జాఫర్ సైన్టిఫిక్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. ఐఎంఏ విజయవాడ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.ఎ. రెహమాన్, సెక్రటరీ డాక్టర్ పివి. దుర్గారాణి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుమంత్, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ వివేక్ నంబియార్ అతిధులుగా హాజరయ్యారు.



# "గేమ్ చేంజర్" నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్ రాబోతోందా?





గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీ హీరోయిన్ గా మావెరిక్ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రమే "గేమ్ చేంజర్". మరి ఈ చిత్రం దశల వారీగా షూటింగ్ కంప్లీట్ చేసుకుంటుండగా ఈ చిత్రం షూటింగ్ ఇప్పుడు బ్రేక్ లో ఉంది. ఇక ఈ మాసివ్ ప్రాజెక్ట్ పై లేటెస్ట్ గా ఇంట్రెస్టింగ్ బజ్ వినిపిస్తుంది. దీనితో అయితే రేపు జూలై 31 హీరోయిన్ కియారా అద్వానీ బర్త్ డే కానుకగా ఓ స్పెషల్ పోస్టర్ ని రిలీజ్ చేసే ఛాన్స్ ఉన్నట్టుగా తెలుస్తుంది. మరి దీనిపై క్లారిటీ రేపటికి తెలిసిపోతుంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా నిర్మాత దిల్ రాజు తమ బ్యానర్ లో 50వ చిత్రంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఫ్యాన్స్ ఈ చిత్రం రిలీజ్ డేట్ కోసం చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# పెళ్లి కూతుళ్లుగా మారిన హీరోయిన్లు



వధువుగా అలంకరణ.. పెళ్లి రోజు ఆమె జీవితంలో అత్యంత అరుదైన క్షణం. వధువు వేషధారణలో సంపూర్ణంగా ఉత్తమంగా కనిపించడం ఒక ప్రతిష్టాత్మకమైన క్షణం. అమెజాన్ ఒరిజినల్ సిరీస్ -మేడ్ ఇన్ హెవెన్- ఆమె(స్త్రీ) జీవితంలోని ప్రత్యేక సందర్భాన్ని తెరపరిచే ఒక వేదిక. మోస్ట్ అవైటెడ్ సీజన్ 2 ట్రైలర్ లాంచ్‌కు ముందు సిరీస్‌లోని వధువులు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ప్రేక్షకుల నిరీక్షణలో ఉద్విగ్నతను పెంచారు. అందమైన వధువుల వీక్షణ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అంతా. మృణాల్ ఠాకూర్, రాధికా ఆప్టే, శిబానీ దండేకర్, సారా జేన్-డయాస్, నైనా సరీన్, ఎల్నాజ్ నోరౌజీ, కల్లిరోయ్ ట్జియాఫెటా, జైన్ మేరీ ఖాన్, షీనా ఖలీద్ వంటి అందమైన వధువుల ప్రత్యేక చిత్రాలతో ప్రైమ్ వీడియో వీక్షకులను ఆటపట్టిస్తూ టీజర్ ని విడుదల చేసింది. ఈ సీజన్‌లో వధువులుగా నటించిన నటీనటుల కథ ఎలా సాగుతుంది? అనే ఊహాగానాలతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. మేడ్ ఇన్ హెవెన్ సీజన్ 2ని ఎక్సెల్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ - టైగర్ బేబీ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించాయి. నిత్యా మెహ్రా, అలంకృత శ్రీవాస్తవ, నీరజ్ ఘైవాన్‌లతో కలిసి రీమా కగ్టి - జోయా అక్తర్‌లు రూపొందించారు. ఈ జోడీ స్వయంగా దర్శకత్వం వహించారు. శోభితా ధూళిపాళ , అర్జున్ మాథుర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ ధారావాహికలో జిమ్ సర్భ్, కల్కి కోచ్లిన్, శశాంక్ అరోరా, శివాని రఘువంశీ, విజయ్ రాజ్, మోనా సింగ్, ఇష్వాక్ సింగ్, త్రినేత్ర హల్దార్ తదితరులతో పాటు కొత్త తరం తారలు నటించారు. 7-ఎపిసోడ్ ల సిరీస్ భారతదేశంలోని ప్రైమ్ వీడియో లో ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలు భూభాగాల్లో ఆగస్టు 10 నుండి ప్రత్యేకంగా ప్రీమియర్ అవుతుంది.

# "బ్రో"..వారి ముగ్గురి తర్వాత మరొకరి వర్క్ కి స్పెషల్ అప్లాజ్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ ల కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ మల్టీ స్టారర్ చిత్రం "బ్రో". దర్శకుడు సముద్రఖని తెరకెక్కించిన ఈ చిత్రం అయితే డే 1 డీసెంట్ గా స్టార్ట్ అయ్యినప్పటికీ డే 2 కూడా సూపర్ హోల్డ్ ని కనబరిచినట్టుగా తెలుస్తుంది. అలాగే యూఎస్ లో కూడా 1 మిలియన్ క్లబ్ లో చేరి స్ట్రాంగ్ హోల్డ్ అయితే ఈ చిత్రం అందుకుంది. అయితే ఈ చిత్ర సక్సెస్ ఫార్ములాలో సినిమాకి వర్క్ చేసిన దర్శకుడు సముద్రఖని అలాగే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ మాటలు, అలాగే థమన్ లు ఇచ్చిన సంగీతం ఓ రేంజ్ లో సినిమాని నిలబెట్టాయి. అయితే సినిమాలో వీరి అందరి హైలైట్ వర్క్స్ తో పాటుగా మరొకరికి డెఫినెట్ గా స్పెషల్ అప్లాజ్ అందించాలి. మరి వారు ఎవరో కాదు సినిమాలో పవన్ మరియు సాయి ధరమ్ తేజ్ లను సూపర్ స్టైలిష్ గా చూపించిన ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ నీతూ లుల్లా అని చెప్పాలి. మెయిన్ గా పవన్ కి అయితే సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ నుంచే ఎప్పుడో పవన్ వదిలేసిన సూపర్ స్టయిల్ వర్క్స్ అన్నీ మళ్ళీ చూసినట్టు అయ్యింది. ఇక సినిమాలో అయితే పవన్ ఫ్యాన్స్ కి ట్రీట్ అని చెప్పాలి. వీటితో డెఫినెట్ గా ఆమెకి కూడా మంచి క్రెడిట్ దక్కుతుంది అని చెప్పాలి. మరి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహించిన ఈ చిత్రం ఇప్పుడు థియేటర్స్ లో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది.

# జీవితంలో అతిపెద్ద తప్పు చేశానన్న రజనీకాంత్



తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన -జైలర్- ఆగస్టులో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆడియో లాంచ్ వేడుకలో రజనీ వ్యాఖ్యానిస్తూ.. తన మద్యపాన వ్యసనం పర్యవసానాల గురించి బయటపెట్టారు. మద్య వ్యసనాన్ని తన జీవితంలో అతి పెద్ద తప్పు అని పేర్కొన్న ఆయన ఆల్కహాల్ జోలికి వెళ్లవద్దని బాధ్యతాయుతంగా ఉంటూ అందులో ఆనందం వెతుక్కోవాలని తన అభిమానులను కోరారు. నా జీవితంలో మద్యం లేకపోతే, నేను సమాజానికి సేవ చేసేవాడిని. మద్యపానం జీవితంలో అతిపెద్ద తప్పు! అని రజనీ పేర్కొన్నాడు. మద్యం సేవించకపోతే నేను జీవితంలో చాలా మెరుగ్గా రాణించి ఈ రోజు కంటే పెద్ద స్టార్‌గా ఎదిగి ఉండేవాడినని కూడా అన్నారు. రజనీకాంత్ తన 2018 చిత్రం కాలా లో మద్య వ్యసనం సమస్యను ప్రస్తావించారు. ఈ చిత్రంలో రజనీ పాత్ర తాగిన తర్వాత అతని అజాగ్రత్త కారణంగా భార్యను కోల్పోతాడు. అప్పటి వరకు ఆల్కహాల్ సిగరెట్లను స్టైల్ స్టేట్‌మెంట్‌లుగా ఉపయోగించిన రజనీ వాటిని చెడుగా చిత్రీకరించడం అదే మొదటిసారి. కాలాతోనే ఇది సాధ్యమైంది. %యాశ్రీంశీ =ఝుం% - స్వర్గంలో ఈవెంట్.. పెళ్లి కూతుళ్ళుగా మారిన హీరోయిన్లు జైలర్ ఆడియో లాంచ్‌లో బీస్ట్ (విజయ్ మూవీ-నెల్సన్ దర్శకుడు) పేలవమైన సమీక్షలకు వ్యతిరేకంగా జైలర్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్‌ను సమర్థించారు. రివ్యూలు పేలవంగా ఉన్నప్పటికీ బీస్ట్ హిట్ అయిందని, డిస్ట్రిబ్యూటర్లకు ఈ సినిమా వల్ల ఎలాంటి నష్టం జరగలేదని రజనీకాంత్ పేర్కొన్నారు. జైలర్ రజనీకాంత్ 169వ చిత్రం. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో జాకీ ష్రాఫ్, రమ్యకృష్ణ, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, వసంత్ రవి, తమన్నా ముఖ్య పాత్రల్లో నటించారు. ఆగస్ట్ 10న థియేటర్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. పేరు ముందు సూపర్ స్టార్ ఎందుకు? జైలర్ ఆడియో వేడుకలో రజనీకాంత్ తన బిరుదుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. తన పేరుకు ముందు సూపర్‌స్టార్ అనే ట్యాగ్ ఉండడం తనకు ఇష్టం లేదని అన్నారు. సూపర్‌స్టార్ ను తొలగించాలని చాలామంది నిర్మాతలను కోరానని అది ఎప్పుడూ సమస్యేనని రజనీ అన్నారు. తాజాగా హుకుం పాటను రిలీజ్ చేసినప్పుడు అందులో తన పేరుకు ముందు ఉన్న సూపర్ స్టార్ ని తొలగించాలని కోరినట్టు తెలిపారు.

# విక్రమ్ రేంజ్ లో లియో ఉంటుందా..?





కమల్ హాసన్ విక్రం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన లోకేష్ కనగరాజ్ ఒక్కసారిగా సౌత్ స్టార్ డైరెక్టర్ గా తన టాలెంట్ చూపించాడు. ఖైదీ, మాస్టర్ సినిమాలతో తన డైరెక్షన్ టాలెంట్ చూపించిన లోకేష్ విక్రం తో నెక్స్ట్ లెవెల్ కి వెళ్లాడు. ఇక ఆ డైరెక్టర్ నెక్స్ట్ విజయ్ తో లియో సినిమా చేస్తున్నాడు. విజయ్ హీరోగా వస్తున్న లియో సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉంటుందని తెలుస్తుంది. ఇప్పటికే ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయి. లియో సినిమా లోకేష్ విక్రం స్టైల్ లో ఉంటుందా లేదా అని ఆడియన్స్ ఎదురు చూస్తున్నారు. అయితే విజయ్ తో లోకేష్ తీసిన మాస్టర్ తమిళ్ లో సూపర్ హిట్ అయినా తెలుగులో యావరేజ్ గానే నిలిచింది. కానీ విక్రం మాత్రం తెలుగులో కూడా సెన్సేషనల్ హిట్ అందుకుంది. అయితే ప్రస్తుతం లియో చేస్తున్న లోకేష్ విక్రం లా హిట్ కొడతాడా మాస్టర్ తరహాలో పాస్ మార్కులు సంపాదిస్తాడా అన్నది తెలియాల్సి ఉంది. విక్రమ్ సినిమాతో లోకేష్ డైరెక్షన్ పవర్ సౌత్ ఆడియన్స్ అందరికి బాగా ఎక్కేసింది. ఆ సినిమా డైరెక్టర్ గా సినీ లవర్స్ అందరినీ ఆకట్టుకున్నాడు లోకేష్. అలాంటి వారందరు లియో మీద భారీ అంచనాలు ఏర్పరచుకున్నారు. లియో ఆ కాలిక్యులేషన్స్ కి ఏమాత్రం తగ్గినా ఫ్యాన్స్ నిరాశ పడతారు. లోకేష్ కనగరాజ్ విజయ్ ఇద్దరు కలిసి వెండితెర మీద మ్యాజిక్ క్రియేట్ చేయాలని చూస్తున్నారు. అది ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి. విజయ్ సినిమాలు తెలుగులో మంచి మార్కెట్ సంపాదిస్తున్నాయి. లియోకి కచ్చితంగా తెలుగులో కూడా బిజినెస్ బాగానే జరిగేలా ఉంది. లియో వర్క్ అవుట్ అయితే మాత్రం లోకేష్ కి ఇక తిరుగు ఉండదు. కానీ విక్రం రేంజ్ కి ఏమాత్రం తగ్గినా సరే సినిమాను ఆడియన్స్ ఒప్పుకునే ఛాన్స్ లేదు. అందుకే లోకేష్ మీద చాలా పెద్ద బాధ్యత ఉందని చెప్పొచ్చు. విజయ్ ఫ్యాన్స్ కూడా లియో మీద భారీ అంచనాలు ఏర్పరచుకున్నారు. బ్లడీ స్వీట్ అంటూ ఫస్ట్ లుక్ టీజరే హంగామా చేయగా ఈ సినిమాతో మరోసారి అనిరుద్ తన మ్యూజిక్ విజృంభణ చూపించనున్నాడు. లోకేష్ టేకింగ్ అనిరుద్ మ్యూజిక్ సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లేలా ఉంటాయని చెప్పొచ్చు. లోకేష్ లియో సినిమాను లలిత్ కుమార్ నిర్మిస్తున్నారు. సినిమాతో విజయ్ భారీ టార్గెట్ ను ఫిక్స్ చేసుకున్నారని తెలుస్తుంది.

# అప్పుడు హీరో హీరోయిన్లుగా నటించి, ఇప్పుడు బ్రదర్ అండ్ సిస్టర్ గా..!



నటీనటులు తమ కెరీర్‌లో అనేక రకాల పాత్రలను పోషిస్తారు మరియు అనేక ఆశ్చర్యకరమైన విషయాలు ఎప్పటికప్పుడు జరుగుతూనే ఉంటాయి. ఒక చిత్రంలో ప్రధాన జంట కొన్నిసార్లు అన్నదమ్ములుగా కూడా నటించవచ్చు. ఇది కొత్తేమీ కాదు, ఎన్టీఆర్ - ఏఎన్ఆర్ కాలం నుంచి ఇదే జరుగుతోంది. ఇప్పుడు కూడా అదే రిపీట్ అయింది. సుశాంత్ మరియు స్టార్ నటి తమన్నా భాటియా ప్రధాన జంటగా నటించిన చిత్రం కాళిదాసు, ఇది సుశాంత్ తొలి ప్రాజెక్ట్. ఈ చిత్రం 2008లో విడుదలైంది మరియు వారి కెమిస్ట్రీకి ప్రశంసలు లభించాయి. 15 ఏళ్ల తర్వాత తమన్నా, సుశాంత్‌లు మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ చిత్రంలో బ్రదర్ అండ్ సిస్టర్ గా నటించారు. భోళా శంకర్ ప్రమోషన్స్ సందర్భంగా చిత్రబృందం ఈ విషయాన్ని వెల్లడించింది. భోళా శంకర్ దర్శకుడు మెహర్ రమేష్ మాట్లాడుతూ, ఈ నటీనటులు నటించిన సన్నివేశాలు చాలా బాగా వచ్చాయని, మరియు అవి ప్రేక్షకులను నవ్వులతో అలరిస్తాయి అని అన్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.